# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ శుక్రవారం, 06 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 123 పేజీలు 09 వెల : 6/-


## రవాణా శాఖ సిబ్బంది
# సేవలు అసాధారణం

- ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఉచిత బస్సు పథకం
- ప్రజాపాలన-రవాణా శాఖ విజయోత్సవాల్లో సీఎం రేవంత్‌రెడ్డి





**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** రాష్ట్రంలో రవాణా శాఖకు సిబ్బంది చేస్తున్న సేవలు అసాధారణమైనవి అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కొనియాడారు. గురువారం హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ మైదానంలోని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ప్రజాపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఏడాది కాలంలో రవాణా శాఖ సిబ్బంది సాధించిన విజయాలను గుర్తు చేయాలనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఇది ఆర్టీసీని పునరుజ్జీవింప చేసిందని తెలిపారు. ఇది ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగును నింపే కార్యక్రమమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిదని చెప్పారు. గతంలో ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ అయినా, ఇవాళ ముఖ్యమంత్రిగా ఉన్న నేనైనా బాధ్యతాయుతంగా రవాణా కార్మికుల ఆకాంక్షలను గౌరవించాల్సిందేనన్నారు. కానీ ఆనాడు ఆర్టీసీ కార్మికులు చనిపోయినా పరామర్శించని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనాడు కీలకమైన అంశాలకు సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. 11 నెలల 20 రోజుల్లో 115 కోట్ల మంది ఆడబిడ్డలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో ప్రతీ ఆడబిడ్డ ప్రతీ నెలా రూ.5 నుంచి రూ.7 వేలు ఆదా చేయగలుగుతున్నారని తెలిపారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలను రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి

మిగతా 2లో..

# కొలువుదీరిన మహా సర్కార్

## సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా శిండే, అజిత్ పవార్



**మంబయి:** మహారాష్ట్రలో 'మహాయుతి' ప్రభుత్వం కొలువుదీరింది. బీజేపీ అగ్రనేత దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. శివసేన అధినేత ఏక్‌నాథ్ శిండే, ఎన్సీపీ అగ్రనాయకుడు అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. దక్షిణ ముంబయిలోని ఆజాద్ మైదాన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వీరితో ప్రమాణం చేయించారు. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ సీఎంలు చంద్రబాబు నాయుడు, మోహన్ యాదవ్, యోగి ఆదిత్యనాథ్, భజన్‌లాల్ శర్మ సహా ఎన్డీయే పాలిత రాష్ట్రాల నుంచి 19 మంది ముఖ్యమంత్రులు హాజరయ్యారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరన్న దానిపై తీవ్ర ప్రతిష్టంభన ఏర్పడిన విషయం విదితమే. అయితే అజిత్ పవార్ బాధ్యతలపై బుధవారమే ఓ స్పష్టత వచ్చినప్పటికీ.. శిండే డిప్యూటీ సీఎం పదవికి అంగీకరిస్తారా? లేదా అన్న దానిపై చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది. దీనిపై శివసేన అధికారిక ప్రకటన చేయటంతో ప్రతిష్టంభనకు తెరపడింది.

## ఇందిరమ్మ రాజ్యమంటేనే హింస..
## పోలీసు పాలనతో తెలంగాణ ఆగం



- హరీష్ రావుతో సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్ అక్రమం
- రేవంత్ సర్కారు తీరును ఖండించిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

4లో..

# కేసీఆర్ పెద్దరికాన్ని నిలబెట్టుకోండి

- పేదలకు ఆత్మగౌరవం కల్పించిన ఘనత ఇందిరా గాంధీదే
- ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు
- నియోజకవర్గానికి 3,500 ఇండ్లు
- ప్రతి మండలంలో మోడల్ హౌస్ నిర్మాణం
- కేటీఆర్, హరీశ్‌రావు తీరు మార్చుకోవాలి : ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఆవిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్ సహా ప్రతిపక్ష నేతలకు ఆహ్వానం



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** ప్రతి శాసనసభ నియోజకవర్గానికీ 3,500 ఇండ్ల చొప్పున రాష్ట్రంలో తొలి ఏడాదిలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రతి ఇంటికీ రూ.5 లక్షలు ఇస్తున్నామన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇండ్ల నిర్మాణం ద్వారా పేదలకు ఆత్మగౌరవాన్ని ఇందిరా గాంధీ కల్పించారని కొనియాడారు. ఆత్మగౌరవంతో బతకాలనుకుంటే సొంత ఇల్లు ఉండాలనీ, ఆ కల నెరవేరాలనే ఇందిరా గాంధీ ఇండ్లు నిర్మించి ఇచ్చారని తెలిపారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చేమో, కానీ ఇందిరమ్మ కాలనీ లేని ఊరు ఈ దేశంలోనే లేదని చెప్పగలనని అన్నారు. కూడు, గూడు, గుడ్డ నినాదాన్ని ఇందిరా గాంధీ ఆచరణలోకి తీసుకువచ్చారన్నారు. సీలింగ్ యాక్ట్ ద్వారా గిరిజనులు, దళితులకు మిగులు భూముల పంపిణీ చేపట్టారని గుర్తు చేశారు. ఇండ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఇందిరమ్మ హయాంలో ఇంటి నిర్మాణానికి రూ.10 వేలు కేటాయిస్తే, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అది రూ.1.25 లక్షలకు చేరిందని అన్నారు. పెరిగిన ధరల ప్రకారం ఇప్పుడు తమ ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోందని వివరించారు. ఎలాంటి లోటుపాట్లకూ తావులేకుండా గ్రీన్‌ఛానల్ ద్వారా లబ్ధిదారులకు రూ.5 లక్షలు అందజేస్తామని తెలిపారు. తొలి ఏడాది సొంత స్థలం ఉన్నవారికి ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. వికలాంగులు, వ్యవసాయ కూలీలు, పారిశుధ్య సిబ్బంది, దళితులు, గిరిజనులు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లకు ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యతనిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గిరిజనులకు ఇండ్లు కేటాయించారని అన్నారు. ఆ తర్వాత వారికి ఇండ్ల కేటాయింపు సక్రమంగా జరగలేదన్నారు. తమ ప్రభుత్వం

మిగతా 9లో..

## నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు

ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు పొంగులేటి



2లో..

# మధ్యాహ్న భోజనంపై నివేదిక ఇవ్వండి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** పాఠశాల్లలో విద్యార్థులకు తప్పనిసరిగా ప్ర భుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాల ని హైకోర్టు ఆదేశించింది. భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనల్లో నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై హైకోర్టు గురువారం విచారణ జరిపింది. భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేసిందని ఏఏజి హైకోర్టుకు వెల్లడించారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే నిధులను 40 శాతం పెంచినట్లు వెల్లడించారు. పిఎం పోషణ్ పథకంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు ఉండాలని విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. కమిటీల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ కమిటీలు సరిగ్గా పని చేసేలా ఆదేశించాలని కోర్టును కోరారు. తదుపరి విచారణను కోర్టు 6 వారాలకు వాయిదా వేసింది.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
06-12-2024
2

## రవాణా శాఖ సిబ్బంది సేవలు అసాధారణం

(మొదటి పేజీ తరువాయి)..

పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్టు వివరించారు. ప్రతీ నెలా ఒక కుటుంబానికి రూ. 10వేలు ప్రయోజనం పొందేలా పథకాల అమలు జరుగుతోందని గుర్తు చేశారు. రాష్ట్రంలో 25లక్షల 35 వేల రైతు కుటుంబాలకు మొదటి ఏడాదిలోనే రూ. 21కోట్లతో రైతు రుణమాఫీ చేశామన్నారు. వరి వేసిన వారికి గిట్టుబాటు ధరతో పాటు సన్నాలకు రూ.500 బోనస్ అందిస్తున్నట్టు తెలిపారు. కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని చెప్పారు. దొడ్డు బియ్యం తినే పరిస్థితి లేదనీ, అందుకే రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని ప్రభుత్వ హాస్టళ్లలో, రేషన్ షాపుల్లో, మధ్యాహ్న భోజనాలకూ సన్నబియ్యం అందిస్తామని పునరుద్ఘాటించారు. ఈ నేలలో పండిన పంటనే మన బిడ్డలకు అందిస్తామన్నారు. 'బియ్యం రీసైక్లింగ్ మాఫియా ను కూకటి వేళ్లతో పెకిలిద్దాం. నోటిఫికేషన్లు ఇచ్చి వాళ్లు పారిపోతే.. కోర్టుల్లో కేసులు పరిష్కరించి మొదటి ఏడాదిలోనే 55,143 ఉద్యోగ నియామకాలు చేపట్టాం. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర ఉందా? ఏ లక్ష్యం కోసం అమరుల ప్రాణ త్యాగం చేశారో, ఆ లక్ష్య సాధనలో భాగంగా తొలి ఏడాదిలోనే 55వేల ఉద్యోగ నియామకాలు చేపట్టాం. ఇందులో ఒక్క తల తగ్గినా నేను క్షమాపణ చెప్పేందుకు సిద్ధంగా ఉన్నా. నగరంలో కాలుష్య నియంత్రణలో రవాణా శాఖది కీలక పాత్ర. కాలం చెల్లిన వాహనాలను స్క్రాప్‌నకు పంపాల్సిన బాధ్యత మీపై ఉంది.ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు పెరగాల్సిన అవసరం ఉంది. దీనిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనదే.

# ఘనంగా ప్రపంచ మృత్తిక దినోత్సవం

### రైతులకు పలు సూచనలు చేసిన మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని బోనకల్,రాయన్నపేట, ముష్టికుంట్ల, గోవిందాపురం(ఎల్),రావినూతల, చిన్నబీరవల్లి రైతు వేదికల నందు ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా రైతు సదస్సులను నిర్వహించడం జరిగింది, మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణకు పలు సూచనలు తెలియజేశారు.సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా నేల జీవవైవిధ్యాన్ని పరిరక్షిస్తుంది, నేలలో తేమను పట్టి ఉంచే గుణం పెరుగుతుంది, రసాయనిక ఎరువుల మోతాదును తగ్గించుకోవచ్చు, ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచవచ్చు, మేలుచేసే సూక్ష్మజీవులకు ఆహారం లభిస్తుంది.పచ్చిరొట్ట ఎరువులు వాడకం ద్వారా నేల యొక్క భౌతిక, రసాయన జీవ సంబంధ లక్షణాలను మెరుగుపరుస్తుంది. జీవన ఎరువుల వినియోగం ద్వారా గాలిలోని నత్రజనిని స్థిరీకరించి భూసారం పెరగడంలో తోడ్పడుతుంది.పంట అవశేషాలు కాల్చవద్దు, నేలలో కలియదున్నాలి,దీని వలన సేంద్రియ కర్బన శాతం పెరుగుతుంది .పప్పుదినుసు పంటలతో పంట మార్పిడి చేయడం ద్వారా నేలను సారవంతంగా



మారును. మల్చింగ్ చేయడం ద్వారా నేలలో తేమను పట్టి ఉంచే గుణం పెంపొందించవచ్చు, నేల కోతను అరికట్టవచ్చు. నేల ఆరోగ్య పరిరక్షణకు పై యాజమాన్య పద్ధతులు అనుసరించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపడటమే కాకుండా, నేల సారాన్ని ఉత్పాదకతను పెంచవచ్చును.మట్టి నమూనాల సేకరణ విధానం, భూసార పరీక్ష ఫలితాల వలన పొందే ప్రయోజనాల గురించి తగు సూచనలు తెలియజేసారు. సాధారణంగా మట్టి నమూనాలను ఒక పంట పండించే భూముల్లో ఫిబ్రవరి నుండి ఏప్రిల్ నెలలో, రెండు పంటలు పండించే భూముల్లో అయితే మే నెలలో సేకరించ దానికి నేలలు అనువుగా ఉంటాయి.ఒక మట్టి నమూనా తీయదలచిన పొలంలో 10 నుంచి 12 చోట్ల మట్టిని సేకరించాలి. నేల పై భాగంలోని చెత్త,చెదారం తీసివేసి పారని ఉపయోగించి వీ ఆకారంలో 6 అంగుళాలు(15 సెం మీ) లోతు గుంత తీయాలి.గుంత పై నుండి దిగువకు ఒకే మందంలో పలుచని పొర వచ్చే విధంగా మట్టిని సేకరించాలి.. ఈ విధంగా పొలంలో అన్ని చోట్ల సేకరించిన మట్టిని గోనెపట్టా లేదా పాలిథీన్ షీట్ మీద వేసి మట్టిగడ్డలను చిదిమి చతురస్రాకారంగా చేసి నాలుగు బాగాలుగా విభజించాలి.. చతుర్విభజన పద్ధతి(క్వార్టరింగు టెక్నిక్) ఆధారంగా సుమారు 1/2 కేజీ మట్టిని శుభ్రమైన గుడ్డ సంచి లేదా పాలిథీన్ కవర్ లో సేకరించాలి అని రైతులకు వివరించటం జరిగింది.. భూసార పరీక్షా ఫలితాల ద్వారా పంటలకు వినియోగించే ఎరువుల మోతాదు నిర్ణయించటమే కాకుండా సమ పాళ్లలో వాడుకొని మృత్తిక సంరక్షణకు తోడ్పడుతూ ఎరువుల ఖర్చు తగ్గించుకోవచ్చు అని రైతులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, షేక్ హుస్సేన్ సాహెబ్, నాగినేని నాగసాయి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా తాటి

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం లాక్ష్యా గార్డెన్ లో గురువారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దారా రత్నాకర్ ధర్మపత్ని పార్వతి, దంపతుల కుమార్తె సుప్రీయా, శ్రీమాన్, వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, గుంపెన సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్, వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మేడా మోహన్, సూర వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ, నరుకుల్ల వాసు, కొదుమూరి జనార్ధన్ రావు, వంకయలపాటి బాబురావు, మల్లెం వేంకటేశ్వర్లు, మద్దిరాల చిన్న పిచ్చయ్య, పోట్రు నర్సింహారావు, చాపలమడుగు రామరాజు, మామిళ్ళపల్లి లక్ష్మణరావు, మాణిక్యాల రాంబాబు, బోయినపల్లి గోపీనాథ్, నరుకుల్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట

### రైతుల వద్దకు నేరుగా వెళ్లి రైతులకు పలు సూచనలు పాల్గొన్న కొత్తగూడెం డివిజనల్ ఇంజనీర్ జి రంగస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ పొలం బాట కార్యక్రమం గురువారం చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం డివిజనల్ ఇంజనీర్ జీ రంగస్వామి పాల్గొని రైతుల వద్దకు వెళ్ళి పలు సూచనలు చేశారు.. రాష్ట్రవ్యాప్తంగా 24 గంటల విద్యుత్ అందుబాటులో ఉంటుందని దీనిని రైతులు గమనించి తమ యొక్క నీటి బోర్లకు కెపాసిటర్లు బిగించుకోవడం వలన మోటర్లు మరమ్మత్తులకు గురికాకుండా ఉంటాయన్నారు. ముఖ్యంగా ఆటో స్టాటర్లు పెట్టుకోవడం వల్ల అధిక విద్యుత్ ఉత్పత్తి అయినప్పుడు మోటర్లు కాలిపోవడం, వైర్లు కాలిపోవడం వంటివి సంభవిస్తూ ఉంటాయని. దీనివల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కావున రైతులందరూ ఆటో స్టాటర్లను తొలగించుకోవాలని సూచించారు. అలాగే అనాధికారికంగా, అక్రమంగా, విద్యుత్ మోటర్లు నడుపుతున్న రైతులు, విద్యుత్ శాఖ అధికారులకు డబ్బులు చెల్లించి రసీదు



తీసుకొని సర్వీసును రెగ్యులరైజెషన్ చేసుకోవాల్సిందిగా సూచించారు. రైతులు ఈ పద్ధతులు పాటించడం ద్వారా విద్యుత్ ఆదాతో పాటు అధిక ఉత్పత్తులు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ రవికుమార్, విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నరసింహారావు, సబ్ ఇంజనీర్ నితిన్ రెడ్డి, లైన్మెన్లు సతీష్, చారి,హరిబాబు,విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# సీఎం కప్పు క్రీడా పోటీలకు యువతీ,యువకులు రిజిస్ట్రేషన్ చేసుకోండి

### ఎంపీడీవో బయ్యారపు అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

ఈనెల ఏడవ తేదీ నుంచి గ్రామ పంచాయతీల్లో జరగబోయే సీఎం కప్పు క్రీడా పోటీలకు మండలంలో ఉన్న యువతి యువకులు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంపీడీవో బయ్యారపు అశోక్ తెలిపారు. గురువారం ఎంపీడీవో ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.. ఈనెల ఏడవ తేదీ నుంచి మండల పరిధిలో ఉన్న 14 గ్రామపంచాయతీల్లో సీఎం కప్పు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతి యువకులను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈనెల 7,8,వ తేదీల్లో గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు 10, 11, 12, తేదీల్లో మండల స్థాయి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొనే యువతీ యువకులు ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులను కలిసి పాల్గొనే టీం సభ్యుల వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. చంద్రుగొండ గ్రామపంచాయతీలో జరిగే క్రీడలు సెయింట్ జోసెఫ్ పాఠశాలలో, అలాగే మండల స్థాయి క్రీడలు కూడా సెయింట్ జోసెఫ్ పాఠశాలలోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల వివరాలు కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్, గేమ్స్ ఉన్నట్టు తెలిపారు. క్రీడల్లో పాల్గొనే యువతీ



యువకులు ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. అలాగే చదువుకునే విద్యార్థులు సడి సర్టిఫికెట్ తో హాజరు కావాలన్నారు. ఉత్సాహవంతులైన యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆకట్టుకున్న గ్రామీణ బ్యాంకు అవగాహన సదస్సు

### ఖాతాదారులకు పారదర్శక సేవలపై మ్యాజికల్ షో

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ




గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో చంద్రుగొండ మండల కేంద్రంలో ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఖాతాదారులకు మ్యాజికల్ షో ద్వారా బ్యాంకు యొక్క కార్యకలాపాలను ప్రజలకు వివరించారు. బ్యాంకు వద్ద కల్పించబడే సదుపాయాలు ఖాతాదారులకు ఇంటి వద్దనే అందుబాటులో ఉంటున్నాయని ముఖ్యంగా బ్యాంక్ మిత్ర, వి.మొబైల్ యాప్,ఇంటర్నెట్ బ్యాంకింగ్ తదితరు సేవలు అందుబాటులో రావడం ద్వారా ఖాతాదారులకు బ్యాంకు యొక్క సేవలు వారి గ్రామాలలో వారి ఇంటి వద్దనే పూర్తి పారదర్శకంగా సేవలు అందుబాటులోకి రావడం జరిగిందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా 436/-, ప్రధానమంత్రి సురక్ష భీమా20/-ప్రమాద బీమా 1000/- సంవత్సర కాలానికి 1456/-చెల్లించటం ద్వారా ఖాతాదారులు ప్రమాదవశాత్తు మరణిస్తే 20 లక్షలకు పైగా వారి కుటుంబానికి చెందిన నామినీకి అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు అతి తక్కువ వడ్డీ పై వ్యవసాయ రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు.బ్యాంకింగ్ సేవలపై మ్యాజికల్ షో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ఖాతాదారులకు బ్యాంక్ సేవలు తెలియటం పట్ల ఖాతాదారులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీలక్ష్మి,బ్యాంకు సత్యం,స్వరూప ఖాతాదారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కోడిచెర్ల వినోద్ కుమార్ ఆహ్వానం మేరకు మహారాజా ఫంక్షన్ హాల్ గాజులరామారం లో జరిగిన వివాహ వేడుకలలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులు హర్షవర్ధన్, మనీషా లను ఆశీర్వదించడం జరిగినది. ఈ వివాహ వేడుకలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , పోలేబోయిని శ్రీనివాస్ , శంకర్ రావు , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు..



## కార్మికులకు అండగా రవిసింగ్..

### అన్యాయం జరిగిన డీసీఎం డ్రైవర్ బాబా ఖాన్ కార్మికునికి న్యాయం చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మేడ్చల్ మండలంలోని బిగ్ బాస్కెట్ కండ్లకోయ ఏరియాలో "డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గర డ్రైవర్ గా బాబా ఖాన్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... డీసీఎం ఓనర్ కావాలని ఏదో రకంగా కారణం లేకుండా డ్రైవర్ బాబా ఖాన్ ని తీసివేయడం జరిగింది... డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి, డ్రైవర్ కి అక్టోబర్ నెల, వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన డీసీఎం ఓనర్ దశరథ్ రెడ్డి దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి అక్టోబర్ ఒక నెల వేతనం 22,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ ఎం.డి బాబా ఖాన్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త బాబ్జీరావును పరామర్శించిన ఇంచార్జి బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లి రాందేవ్ రావ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బాబ్జీరావును గురువారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పరామర్శించారు. బాబ్జి ఆరోగ్య పరిస్థితి పై ఆసుపత్రి సీఈవో యోబును వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాణాపాయస్థితి లేదని బాబ్జి కోరుకుంటున్నారని ఆసుపత్రి వర్గాలు తెలియజేశాయి. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇతర రోగులను రమేష్ పరామర్శించారు తమ ఆసుపత్రిలో అన్ని వైద్య విభాగాల్లో అతి తక్కువ ఖర్చుకే వైద్య సేవలు అందిస్తున్నట్టు ఈ సందర్భంగా ఆసుపత్రి సి ఈ ఓ యోబు రమేష్ కి వివరించారు ఆసుపత్రి డాక్టర్ కమలాకర్ తో రమేష్ సమావేశ మయ్యారు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రమేష్ వెంట పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు , శివ చౌదరి, బచ్చు మల్లి , రమణ, మధు, నళిని, శ్రీకాంత్, సంధ్య తదితరులు పాల్గొన్నారు..

## యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారికి సత్కరించిన శేరి సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో కూకట్పల్లి నియోజకవర్గంలో యువజన కాంగ్రె స్ అధ్యక్షుడిగా ఎండి సలీం ఎన్నికల్లో గెలుపొందడం జరిగింది యువజన మేడ్చల్ జిల్లా ఎన్నిక ల్లో ఆరిఫ్ వైస్ ప్రెసిడెంట్ గా, మేడ్చల్ జిల్లా సెక్రెటరీగా కృష్ణ, యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన వారికి శేరి సతీష్ రెడ్డి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ యాదవ్, 1 1 5 డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మొయిజ్, చంద్రశేఖర్, రాహుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి..

### చెక్కులు అందజేసిన ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, జీవిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ దీనబందు కాలనీ లో నివాసం వుండే బేగరి సరోజ(53) శివనగర్ లో నివాసం ఉండే తమ్మలి శ్రీనివాస్ (48) అనారోగ్యం తో హాస్పిటల్ లో చేరి చికిత్స అనంతరం కూకట్పల్లి లోని జీవీఆర్ కార్యాలయంలో సంప్రదించగా శేరిలింగం పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేయించి ఈరోజు బేగరి సరోజ కు (60,000/-),తమ్మలి శ్రీనివాస్ కు (45,000/-) వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను శేరిలింగంపల్లి నియోజక వర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి బాధితులకు అందజేశారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో దత్తులూరి అశోక్, మాచర్ల విష్ణు, రఘు గౌడ్,శంకర్ రావు,పరుశురాం, అరుణ్,,రాహుల్ గైక్వాడ్, తదితరులు పాల్గొన్నారు...

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 06-12-2024



# ఎడపల్లిలో ఉపాధి హామీపై సామాజిక తనిఖీ ప్రజావేదిక..

**సంతకాలు లేకుండానే డబ్బులు డ్రా.. కొలతలు లేకుండానే కూలీ డబ్బుల చెల్లింపులు..**

**రికార్డులకెక్కని ఉపాధి పనులు.. కొలతల్లో తేడాలు.. అవకతవకలపై నోరు మెదపని అధికారులు...**







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో గురువారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఎడపల్లి ఎంపిడిఓ శంకర్ అద్యక్షతన నిర్వహించిన ఈ ప్రజావేదిక కార్యక్రమానికి జిల్లా డిఆర్డిఏ పీడి సాయాగౌడ్ ముఖ్య అతిదిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మండలంలో గత ఏడాది 2022-23లో నిర్వహించిన ఉపాదిహామీ పనుల పై జరిగిన ఆడిట్ నివేదికను ఆడిట్ బృందం ప్రజావేదిక లో వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిద గ్రామాలలో ఉపాదిహామీ పనులలో జరిగిన అవకతవకలపై ఆడిట్ బృదం డిఆర్డిఏ పీడి సాయాగౌడ్ సమక్షంలో వెల్లడించారు. ఈసందర్భంగా పలు గ్రామాలలో జరిగిన ఉపాదిహామీ పనులను తెలిపే గుర్తింపు నేమ్ బోర్డులను సిమెంట్ తో ఏర్పాటు చేయకుండా మట్టిలో పాతిపెట్టి బిల్లు డ్రాచేసుకున్నారని ఆడిట్ బృందం ప్రజావేదిక లో వెల్లడించింది. అధికారుల సంతకాలు లేకుండా బిల్లలు చెల్లించారని, పనులు చేసిన వాటి కంటే అదనంగా బిల్లలు చెల్లించారని పనులు చేసిన కూలీలకు ఇంతవరకు కూలీ డబ్బులు ఇవ్వలేదని సామాజిక తనిఖీ బృందం వెల్లడించింది.ఉపాది పనులకు సంబందిఒంచిన పనులలో కొలతలు లేకున్నా కూలీ డబ్బులు ఇచ్చారని, ఇష్టానుసారం కూలీడబ్బులు చెల్లించారని వెల్లడించారు.మెటల్ వర్క్కు సంబందించి జరిగిన లక్షలాది రూపాయలకు సంబందించి రికార్డులు లేవని వెల్లడించారు. నర్సరీలకు సంబందించిన మొక్కల స్టాక్ రిజిస్టర్లు, డిస్టిభ్యూషన్ రిజిస్టర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తనిఖీ బృందానికి చూపించడంలేదని వెల్లడించారు.కూలీలకు ఇవ్వాల్సిన జాబ్ కార్డులు ఎడపల్లి గ్రామ పంచాయతీలో పెట్టుకున్నారని,కూలీలకు ఇవ్వడం లేదని వెల్లడించారు.ఎడపల్లి గ్రామ పరిదిలో జరిగిన ఫీడర్ చానెల్ కాలువ పనులలో చేపట్టిరన పనులకు సంబందించి రికార్డు చేసిన కొలతలకంటే తక్కువగా ఉన్నాయని సామాజిక తనిఖీ బృందం వెల్లడించింది.మండలంలో జరిగిన ఉపాది హామీ అవకతవకలపై,అవినీతిపై సామాజిక తనిఖీ బృందం వెల్లడించిన అంశాలపై జిల్లా డిఆర్డిఏ పీడి చర్చించక పోవడం కొసమెరుపు. వివిద అంశాలపై అధికారులను గాని, ఫీల్డ్ అసిస్టెంట్ లను గాని వివరణ అడగకుండా మరోసారి ఇలా చేయకండి అంటూ సున్నితంగా చెపుతూ తూతూ మంత్రంగా సామాజిక తనికీ ప్రజావేదికను ముగించారు. ఈకార్యక్రమం లో రాష్ట్ర ఉపాదిహామీ ప్రోగ్రాం మేనేజర్ అశోక్ కుమార్ రెడ్డి, సోషల్ ఆడిట్ విజిలెన్స్ ఆఫీసర్ నారాయణ, ఎంపిడిఓ శంకర్, ఈజీఎస్ ఏపిఓ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు



- హైదరాబాద్‌లో 81 మంది పేదలకు డబుల్ ఇళ్ల పట్టాలు
- ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చుతున్నాం: పొన్నం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇంది రమ్మ రాజ్యంలో పేదల ఇళ్ల కల సాకారమ వుతుందని, నియోజకవర్గానికి 3500 చొప్పున గృహాలను కేటాయిస్తున్నామన్నారు. నాలుగేళ్లలో రాష్ట్రంలో 4.5 లక్షల గృహాలను నిర్మించడమే లక్ష్యం అని పేర్కొన్నారు. హైద రాబాద్ కలెక్టరేట్‌లో గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం కమలానగర్, ముషీరాబాద్ నియోజకవర్గం బాకారం ప్రాంతానికి చెందిన 81 మంది పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాలను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్ అందజేశారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, విడతల వారీగా రూ.5లక్షలు అందజేస్తామన్నారు. ఇళ్ల సర్వేకోసం అధికారులు వస్తారని, ప్రజలు పూర్తి సమాచారం అందించాలని సూచించారు. తమ ప్రభుత్వం పేద ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కృషి చేస్తోందని పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా అర్హులను ఎంపిక చేసి పారదర్శకంగా అందిస్తామన్నారు. హైదరాబాద్‌లో ఉన్న మురికివాడల్లో ఇందిరమ్మ ఇళ్ల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పది మంది లబ్ధిదారులు తమకు ఇళ్లు రాలేదని స్థానిక నాయకులను, రెవెన్యూ అధికారులను నిలదీశారు. తమ ప్రాంతంలో ఒక్కొక్కరు రెండు, మూడు ఇళ్లు తీసుకున్నారని ఆరోపించారు. కలెక్టరేట్‌లో ఘర్షణ వాతావరణం నెలకొనడంతో పోలీసులు, బస్తీ నాయకులు వారికి నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించారు.

## శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టు

**రాజకీయ కక్ష సాధింపు చర్య... మాజీ కార్పొరేటర్ రంగారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి





హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి పోలీసులు వచ్చారని తెలిసిన వెంటనే మద్దతుగా మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్టీ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగ రావు, నియోజకవర్గ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళితే అక్కడ నుంచి అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ అయిన వారికి మద్దతుగా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ రావడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రంగారావు మాట్లాడుతూ శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి నిన్న ఆయన ఫోను టాప్ చేస్తున్నారని కంప్లైంట్ ఇవ్వడానికి వెళ్తే అక్కడ పోలీసు వారు దురుసుగా ప్రవర్తించి ఆయన అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది ఒకవైపు ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుతూ ఇంకొక వైపు ప్రతిపక్షాలు గొంతు నొక్కుతున్నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య అని, చెప్పేదేమో ప్రజాపాలన జరుగుతున్నదేమో రాక్షస పాలన అసలు మీ ప్రజాపాలన ఎక్కడ ఉంది ప్రజాస్వామ్యము ఏడవ గ్యారెంటీ అని అన్నారు ఎక్కడ ఉంది ప్రజాస్వామ్యం ఆరు గ్యారెంటీలు నెరవేర్చలేదు దాంతో పాటు ఏడవ గ్యారెంటీ కూడా చేయట్లేదు హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రజల పక్షాన అడగడం ప్రతిపక్షంగా మా బాధ్యత కాదా ప్రతిపక్షం ఎమ్మెల్యేలు ఏదైనా అడిగితే అరెస్ట్ చేస్తున్నారు. ఇందిరమ్మ పాలనని దేశంలో పెట్టిన అప్పటి ఎమర్జెన్సీ కంటే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టే ఎమర్జెన్సీ దారుణంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వాలా హరీష్ రావు,,మరబోయిన రవి యాదవ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన పోలీసు సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె , పోలీస్ స్టేషన్లో ఆరుగురు కానిస్టేబుల్ గురువారం విధుల్లో చేరినట్లు ఎస్సై యాదవేందర్ రెడ్డి తెలిపారు వీరంతా పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉన్నవారు రిసెప్షన్ సీసీటీఎంఎస్ బ్లూ కొల్టర్స్ డ్యూటీలు చేయడం విధుల్లో చేరిన వారిలో హరీష్ జగన్మోహన్ రెడ్డి జగదీశ్వర్ సుమన్ విజయ రేఖ లు పోలీస్ స్టేషన్కు విధులకు వచ్చారని తెలిపారు.



# జర్నలిస్టులకు అక్రిడేషన్ల జారీ ప్రక్రియ వెంటనే చేపట్టాలి

**రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతురాజు వెంకన్న)



రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ ఎలక్ట్రాన్ మీడియాలో కొనసాగుతు ఇంతవరకు అక్రిడేషన్లు పొందనటువంటి వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియను వెంటనే చేపట్టాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రిడేషన్లు పొందుకున్న వారికి రెన్యువల్ చేయడంతోనే సరిపెట్టుకోకుండా లేనివారిని దృష్టిలో పెట్టుకొని కొత్త కార్డులను జారీ చేసే ప్రక్రియ చేపట్టాలని కోరారు.ఈ విషయంలో త్వరలోనే తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చేందుకు నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు పిలుపు నిచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దుర్గం బాలు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము రాష్ట్ర సహాయ కార్యదర్శి, చిలుకల చిరంజీవి కోదాడ నియోజకవర్గ కార్యదర్శి, మాలోతు కోటి నాయక్ మోతే మండల అధ్యక్షుడు,ఏర్పుల సాయికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనపై విజయోత్సవల సాంస్కృతిక సారధి కళాయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి పర్యవేక్షణలో తుంగతుర్తి కేంద్రంలో సంగేం, సింగారంతండా, రావులపల్లి. గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 కు గ్యాస్ సిలిండర్,రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు, రైతుకు రెండు లక్షల రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగాలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్,స్వయం సహాయక సంఘాలకు నిధులు, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో.ఎం ఆర్ ఒ, టి. దయానందం.ఆర్ ఐ, ఏఈ .ఆర్ఐ .డీటీ .గ్రామపంచాయతీ సెక్రటరీలు. శేఖర్. జగదీష్. శ్రీనివాస్. సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు.పాలకుర్తి శ్రీకాంత్. డప్పు శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపాంగి రాధ. మల్లెపాక శిరీష . గ్రామపంచాయతీ సిబ్బంది మూడుగ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రులు హరీష్, జగదీష్ రెడ్డిల అక్రమ అరెస్ట్ ఖండిస్తున్నాం

**ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు**

**తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



రాష్ట్రం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్భంధ పాలన కొనసాగిస్తుందని.. పోలీసులను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులు. మాజీ మంత్రివర్యులు.. జగదీష్ రెడ్డి. హరీష్ రావులను అక్రమ అరెస్ట్ చేసి. వేరు. వేరు స్టేషన్ లలో నిర్బందించడా న్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్ర సాధన లో కెసిఆర్ గారిఅడుగు జాడలో నడిచి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకులను అరెస్ట్ చేయడం హేయమైన చర్య.. తుంగతుర్తి బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యే మీద అక్రమ కేసు పెడితే వారిని పరామర్శించడానికి సంఘీభావంగా వారింటికి వెళుతున్న మాజీ మంత్రులు. ఎమ్మెల్యే లు. ఎమ్మెల్సీ లు,సహచర ఉద్యమ నాయకులు వెళుతుంటే వారిని అరెస్ట్ చేయడమనేది ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమేనని అన్నారు. ఈ సమావేశం మాజీ సర్పంచ్ లు యాకోనాయక్. కుంటపల్లి సుధాకర్. రవినాయక్ పాల్గొన్నారు


TIMES OF VARTHA (06-12-2024)MADKA_times of varha main (13-2).qxd 12/6/2024 6:28 AM Page 4



# రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుంది

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలో రైతులకు భారీ మొత్తంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బెల్లంపల్లి నియోజకవర్గ విజయోత్సవాల కో-ఆర్డినేటర్ దుర్గం భాస్కర్ తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా గురువారం కన్నెపల్లి, భీమిని మండలాల కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం లో పది సంవత్సరాల బిఆర్ఎస్ దుర్మార్గపు పాలన అంతమై, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గడుస్తున్నా సందర్భంలో ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో చేసిన కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశ్యంతో విజయోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని లక్షలాదిమంది రైతులకు సంబంధించిన రెండు లక్షల వరకు ఉన్న రుణాలను సుమారు 21 వేల కోట్లకు పైగా విడుదల చేసి, మాఫీ చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగులకు సంబంధించి గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ చేయలేని పనిని 50 వేలకు పైగా ఉద్యోగాలు సంవత్సర కాలంలో భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి, రాష్ట్రానికి, దేశానికి కూడా మంచి పేరు తేవాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినప్పటికీ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం హర్షనీయమని కొనియాడారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు విద్యార్థులకు సంబంధించి నైపుణ్యం పెంపొందించే విధంగా ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ స్కీం ను ప్రవేశ పెట్టడం జరిగిందని, మహిళలకు ఆర్థిక భారం తగ్గించే విధంగా ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ కే దక్కిందని తెలిపారు. పేదలకు 200 యూనిట్ల విద్యుత్తుని ఉచితంగా అందివ్వడం జరిగిందని అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చినటువంటి ఉచిత బస్సు ప్రయాణం హామిని విజయవంతంగా అందజేసిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దని తెలిపారు. నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు సంబంధించినటువంటి మెస్, కాస్మొటిక్ చార్జీలను భారీ మొత్తంలో పెంచడం జరిగిందన్నారు. కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేస్తూ, ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీల అసత్య ఆరోపణలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా పట్ల క్రమశిక్షణ, విధేయతతో ఉంటూ, రాబోవు గ్రామపంచాయతీ, మండల పరిషత్ ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కన్నెపల్లి మండల అధ్యక్షుడు పప్పుల రామాంజనేయులు, భీమిని మండల అధ్యక్షులు గాదం లక్ష్మి నారాయణ, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6 ,7, తేదీల్లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జిల్లా స్థాయి సైన్స్ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన ఈనెల 6 ,7, తేదీల్లో నిర్వహించనున్నట్లు డి ఈ ఓ రాజు ,జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 23 మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల విద్యార్థులు సుమారు 400 ప్రదర్శనల వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రదర్శనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ, బీర్కూర్, నసురుల్లాబాద్, ఎంఈఓ లు నాగేశ్వరరావు, చందర్, వెంకన్న, పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు కుశాల్, తపస్ జిల్లా కార్యదర్శి సంతోష్ ,తదితరులు, పాల్గొన్నారు.

## ప్రతిరోజు క్లోరినేషన్ చేయాలి

### డిపిఓ శివకృష్ణ..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రతిరోజు క్లోరినేషన్ చేయాలని డిపిఓ శివకృష్ణ అన్నారు.ఎడపల్లి మండలం నెహ్రూనగర్ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవాలు కొనసాగాయి.ఈ విజయోత్సవాల్లో శివకృష్ణ పాల్గొని మాట్లాడుతూ...మిషన్ భగీరథ నీటిని వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటి సరఫరా చేయాలన్నారు.అంతకుముందు ఆయన మోటార్లను తనిఖీ చేశారు. ప్రతి శుక్రవారం ట్యాంకులను శుభ్రపరచాలని, క్లోరినేషన్ రోజు చేయాలనీ,ట్యాంక్ చుట్టుపరక్కల గడ్డి లేకుండా శుభ్రంగా ఉంచేలా చూడాలని సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో డిపిఓ శివకృష్ణ ,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రాజేందర్, డిఈ క్యూసి ఖలీల్ హైమత్,పంచాయతీ కార్యదర్శి రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఎండి నయీమ్

### జిల్లా యువజన ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర యువజన కమిటీ పిలుపుమేరకు జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షునిగా పట్టణంలోని ఊరు మందమర్రికి చెందిన ఎండి నయీమ్ ఎన్నిక కాగా, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

## సకల జనుల సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీజీ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నిర్వహించిన సకల జనుల సంబరాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై సంబరాల్లో పాలు పంచుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే మొట్టమొదటి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు.గత పది సంవత్సరాలుగా ఆర్టీసీ నష్టాలో ఉండగా, ప్రజా ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తుందన్నారు. ఈసందర్భంగా ఆర్టీసీ యజమానులు, కార్మికులు ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని గోదావరి తీరాన వైకుంఠధామ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్టీసీ యజమాని జనార్ధన్, వెల్ఫేర్ సభ్యులు, కార్మికులు, అధికారులు నాయకులు, పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీలు 60 మోసాలు ఇదే కాంగ్రెస్ నైజం

### 100 రోజుల్లో హామీల అమలు ఎటుపాయె..?

### వృద్దులకు 4 వేల పెన్షన్, ఆడబిడ్డల పెళ్ళిళ్లకు తులం బంగారం ఏమాయే

### కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పై డిప్యూటీ తహసిల్దార్ కు బీజేపీ నేతల ఫిర్యాదు

టైమ్స్ అఫ్ వార్త - శంకర్‌పల్లి:



ఆరు గ్యారెంటీలు 60 మోసాలతో ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తుందని బీజేపీ నేతలు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని గురువారం పట్టణ చౌరస్తా నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శంకర్‌పల్లి డిప్యూటీ తహసిల్దార్ ని మర్యాదపూర్వకంగా కలసి బిజెపి నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎడాది గడుస్తున్నా ఇప్పటి వరకు హామీలను అమలు చేయడం లేదన్నారు. ఆరు గ్యారెంటీలు అరవై మోసాలు ఇదే కాంగ్రెస్ నైజం అన్నారు. 100 రోజుల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి తిరుతాం అని చెప్పిన మాటలు ఎటుపాయె అని ప్రశ్నించారు. వృద్ధులకు 4 వేల పెన్షన్, ఆడబిడ్డల పెళ్ళిళ్లకు తులం బంగారం ఏమాయే అన్నారు. 6 గ్యారంటీలు కాస్త 60 మోసాలుగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఏం చేశారని ఏడాది పాలనలో ఏమి సాధించారని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హామీలను అమలు చేసేవరకు ప్రజల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మోకిల మాజీ సొసైటీ డైరెక్టర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బండమీది వెంకటేష్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, ఎస్టి మోర్చా ప్రెసిడెంట్ కిషన్ నాయక్, మాజీ ఎంపీపీ నర్సింలు, నాయకులు డా. వైభవ్ రెడ్డి, భయానంద్, బాబు నాయక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు నాణ్యమైన నేలను అందించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రైతులు భవిష్యత్ తరాలకు నాణ్యమైన నేలను అందించాలని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిని జి కల్పన, చెన్నూరు ఏడిఏ బానోతు ప్రసాద్ లు తెలిపారు. ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండలంలోని సంద్రోన్ పల్లి లోని రైతు వేదికలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి జి కల్పన మండల పరిధిలోని రైతులకు భూసార పరీక్ష ప్రాముఖ్యత, నేలలో సేంద్రియ కర్బన్ శాతం పెంపొందించే విధానాలు, భూ పరిరక్షణలో రైతుల చర్యలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. తదనంతరం భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానాన్ని ప్రత్యక్ష ప్రదర్శన విధానంతో అవగాహన కల్పించారు. చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ, భావితరాలకు నాణ్యమైన అందించాలంటే భూసార పరిరక్షణ విధానాలు అయినటువంటి వాలుకు అడ్డంగా దున్నట, వరిలో దమ్ము చేయుటకు కేజీ వీల్స్ బదులుగా రోటోవేటర్ వాడుట, పశువుల పేడ నేలకు అందించుట, సేంద్రియ వ్యవసాయ విధానాలు పాటించుట, భూసార పరీక్ష ఆధారిత ఎరువులు వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజు, మండల రైతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్




టైమ్స్ అఫ్ వార్త - చిట్యాల రిపోర్టర్ గజం శ్రవణ్

నల్గొండ జిల్లా చిట్యాలలో రంగా వెంకన్న కుమారు ని వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి

## వివాహ వేడుకలో పాల్గొన్నా కాంగ్రెస్ జిల్లా నాయకుడు మహమ్మద్ కాలేక్

టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్



సంస్థాన్ నారాయణపూర్ మండలం జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైకని రసూల్ యాదయ్య రెండో కుమారుడు బైకాని కృష్ణ వివాహ వేడుక మర్రిగూడ మండల కేంద్రంలో స్థానిక పంక్షన్ హాల్ లో జరిగింది. ఇట్టి వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్ పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,సీపీఐ జనగాం గ్రామ సహాయ కార్యదర్శి భైకని రాజు,జైపాల్ తదితరులు పాల్గొన్నారు

## వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

నారాయణపురం గ్రామానికి చెందిన సికిలామెట్ల రాములు -మంగమ్మ గార్ల కూతురి వివాహ నిశ్చితార్థా కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ ఈ యొక్క కార్యక్రమంలో సికిలామెట్ల వెంకటేష్,యాదగిరి,బుక్షం,శ్రీను,బొమ్మన గోని రఘు,పత్రికా విలేకరులు చింతకింది సుధాకర్, సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు



TIMES OF VARTHA (06-12-2024)MADKA_times of varha main (13-2).qxd 12/6/2024 6:28 AM Page 5



## బాలికల గురుకుల పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం



**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**

బాన్సువాడ మండలంలోని కొయ్యగుట్ట లో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో నెహ్రూ యువ కేంద్రం,సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో గురువారం మేరా యువ భారత్ మహోత్సవంలోభాగంగాఅంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం సందర్భంగా రాకేష్ దంత వైద్యశాల వారి సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్ పిల్లలందరికీ దంత పరీక్షలు నిర్వహించి పళ్లకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎన్నిసార్లు పళ్ళు తోముకోవాలి, దంతాలకు ఎన్ని రకాల వ్యాధులు వస్తాయి ,ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే ఎన్నో విషయలను కులంకూషంగా వివరించడం జరిగింది.ఈ సందర్భంగా నెహ్రూ యూవ కేంద్ర మాజీ వలేంటిర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ మానవ సేవయే మదవా సేవా తోటి మనిషికి మనకు తోచినంత సేవా చేసినా నాడే మన జన్మకు అర్థం తోటి మనిషి కష్టాల్లో ఉన్నపుడే ఆదుకున్న వాళ్లే దేవుళ్ళు అంటారు .భగవంతుడు ఎక్కడో లేడు మనిషిరూపంలో ఎలాంటి లాభం ఆశించ కుండా సహాయం చేసేవాళ్ళే ప్రతి ఒక్క విద్యార్థి సేవా భావాన్ని అలవర్చుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీబాయి, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ సునీల్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో బిజెపి భారీ బైక్ ర్యాలీ.. బహిరంగ సభ..

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**



బిజెపిరాష్ట్ర శాఖ పిలుపుమేరకు బాన్సువాడ బిజెపి కార్యాలయం నుండి ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం అవుతున్నప్పటికీ 2023 అసెంబ్లీ ఎన్నికల 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు పాటు 66 వాగ్దానాలు ఐదు సంవత్సరాలలో మేనిఫెస్టోలో ఉన్న అన్ని నెరవేర్చుమని ప్రజలను మభ్యపెట్టి ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక్క గ్యారెంటీన్ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయక ప్రజలను మోసం చేసిందని, ఎన్నికల ప్రచారంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున కార్గే, పిసిసి అధ్యక్షులు ఓదా లో ఉన్న రేవంత్ సహా నేతలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నీటి మీద రాతలే అయ్యాయని సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు కూడా బూటకంగానే మిగిలిపోయాయని అన్నారు. నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి ప్రజాసామిక పాలన అందిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలోని మొదటి పాయింట్ కె దిక్కు లేకుండా పోయిందని బిజెపి నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 2500 ఆర్థిక సాయం, చదువుకునే ప్రతి అమ్మాయికి స్కూటీబండి. ప్రతి ఆడబిడ్డ పెండ్లికి లక్ష ఆర్థిక సహాయము ఒకతుల బంగారము హామీలకు దిక్కు లేకుండా పోయింది.రైతు భరోసా కింద రైతులకు. కౌలు రైతులకు ఎకరానికి 15000. వ్యవసాయ కూలీలకు 12,000 సహాయం అందిస్తామని ఏడాది అవుతున్న ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఏ రైతుకు ,రైతు కూలికి ఇవ్వలేదు. ప్రభుత్వ ఏర్పడిన ఏడాదిలో 2 లక్షల నియామకాలు చేపడతామని.. యువజన వికాసంలో భాగంగా విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్య భరోసా కార్డు అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలము 5 లక్షల రూపాయలుఇస్తామన్నారు. ఇంతవరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదు. చేయూత కింద 4000 రూపాయలు నెల వారి పెన్షన్ ఇస్తామని ఇవ్వలేరు..అంబేద్కర్ అభయాసం కింద ఎస్సీ ,ఎస్టీ, కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక సాయం ఇస్తామని మోసం చేయడం జరిగింది.కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలు, నెరవేరని హామీలు,మర్చిపోయిన వాగ్దానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు రేవంత్ రెడ్డి అప్రజాస్వామిక ప్రజా వ్యతిరేక పాలనలో గోసపడుతున్న బాధితులకు భరోసానిచ్చేందుకే.. ప్రజలను చైతన్యం చేసేందుకే ఈ ప్రజా యాత్రలు చేపడుతున్నామని బిజెపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు తృప్తి ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి హనుమాన్లు, బీర్కూరు మండల అధ్యక్షులు సాయికిరణ్ ,వర్ని మండల అధ్యక్షులు శంకర్, పట్టణ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, బిజెపి నాయకులు కోణాల గంగారెడ్డి, మోహన్ రెడ్డి శివశంకర్ శ్రీకాంత్ వెంకట్ ,అశ్విన్, విశాల్, అంజయ్య ,దత్తు ,శ్రీనివాస్, గంగారాం ,హనుమాన్లు, సుధాకర్, తదితరులు, పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలను బ్యాన్ చేయాలి

**ప్రైవేటు, గవర్నమెంట్ స్కూల్ హాస్టల్ లలో నాణ్యమైన భోజనం అందించాలి**

**పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్**

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**



వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలను రాష్ట్ర వ్యాప్తంగా బ్యాన్ చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.డి ఎస్.యూ ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారాపు రాజేశ్వర్ మాట్లాడుతూ వరుసగా రాష్ట్రంలో శ్రీ చైతన్య, నారాయణ విద్యా సంస్థలలో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్నారని,ర్యాంకుల కోసం మార్కుల కోసం ధనార్జన ధ్యేయంగా విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం వందల మంది చనిపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలను బ్యాన్ చేయాలని, అలాగే రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు సంబంధించిన హాస్టల్స్ లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు వేసి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా చనిపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు బి. ప్రిన్స్, నాయకులు రాహుల్, రవీందర్, అక్షయ్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ , న్యాయవాది నర్రి స్వామి**

**టైమ్స్ ఆఫ్ వార్త మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్**



రాష్ట్రవ్యాప్తంగా వివిధ న్యాయవాద సంఘాలు బార్ అసోసియేషన్స్ నిర్వహించిన ర్యాలీలలో హిందువుల సంఘీభావ సమావేశాలలో హైదరాబాదులోని హైకోర్టు నాంపల్లి క్రిమినల్ కోర్ట్ రంగారెడ్డి కోర్ట్ ఆవరణలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి పాల్గొని మాట్లాడుతూ మన భారతదేశానికి ప్రక్కనే ఉన్న బంగ్లాదేశ్లో రిజర్వేషన్ల ఉద్యమం నెపంతో అనేక మందిని హింసలకు గురి చేస్తూ చంపటం అనేది చాలా దుర్మార్గం అందులో ముఖ్యంగా హిందువులను హిందూ సాధువులని ధర్మ ప్రచారకర్తలను ఇస్కాన్ సన్యాసులను టార్గెట్ చేస్తూ మహిళలను మానభంగాలు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న వ్యక్తులందరి పైన చర్యలు తీసుకోవాలని మా లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ తరపున డిమాండ్ చేస్తున్నాము అదేవిధంగా హిందువులపై జరుగుతున్నటువంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు నాగుల శ్రీనివాస్ యాదవ్ భీమ్రావు పద్మారావు నాంపల్లి క్రిమినల్ బార అసోసియేషన్ అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, బాలరాజ్ గౌడ్, కరికె మల్లేష్ రామాంజనేయులు, చింతల్ కృష్ణ భూపాల్ రాజు, రంగారెడ్డి కోర్టు న్యాయవాదులు గౌరీశం,ప్రదీప్ కుమార్ నరేష్ వినోద్ కుమార్ విజయ్ ,అనేకమంది న్యాయవాదులు పాల్గొన్నారు

## జుక్కల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం

**టైమ్స్ ఆఫ్ వార్త – పిట్లం**



పిట్లం స్థానిక కేంద్రంలోని జుక్కల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఇమ్రోజ్ ను పిట్లం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగే హన్మాండ్లు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఆన్లైన్ విధానంతో జరిగిన ఎన్నికలలో 600 ఓట్లతో ఇమ్రోజ్ ఘన విజయం సాధించడం పట్ల అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్న కొడప్గల్ పిఏసిఎస్ చైర్మన్ నాగిరెడ్డి, పిట్లం ఏఎంసీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, రాంపూర్ వైస్ చైర్మన్ డాకురి వెంకటరెడ్డి, డైరెక్టర్లు నజీర్, సాయినాథ్, నాయకులు మోహన్ రెడ్డి, బొడ్ల రాజు, శ్రీనివాస్ రెడ్డి, బాబు సింగ్, శివ, మోయిన్, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ**





బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని పెద్ద కొడప్ గల్ మండలం కాటేప ల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, కాంగ్రెస్ నాయకులు, సీనియర్ జర్నలిస్ట్, వీరశైవ లింగాయత్ సమాజ్ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ,మల్లప్ప పటేల్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం నోటుపుస్తకాలు, పెన్నులు , చాక్లెట్లు అందజేశారు. అలాగే ఆయన మిత్రుడు సలీం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు అయిదువేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్ రాజ్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థుల మధ్య పటేల్ పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడంసంతోషంగాఉందన్నారు.పాఠశాల తరపున ప్రదానోపాధ్యా యులు,ఉపాధ్యాయులు ,విద్యార్థులు గ్రామస్తులు శాలువాతో సన్మానించిపుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ నాయకులు మొహిద్దిన్ పటేల్, మొగుల గౌడ్,ఇస్మాయిల్ పటేల్ ,సిరాజ్ పటేల్, గంగాగౌడ్, పెంటన్న,శంకర్, చాంద్పాషా, అంజాగౌడ్, సాయులు, అశోక్, రాంచందర్, రామగౌడ్, రాందాస్, ఇలియాస్,రమేష్,పర్వయ్య, శాదుల్, కిషన్, ఆఫీస్,బన్ను,బాల్ రాజ్ ,రహీమ్,చందర్,తదితరులు, పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నేతలు అరెస్ట్...

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**



బాన్సువాడ మండలంలోని కొయ్యగుట్ట గురుకులం ముందు నిరసన తెలుపుతున్న టిఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు .పార్టీ రాష్ట్ర నాయకుడు రాజారామ్ యాదవ్, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మాజీ వార్డ్ సభ్యులు మోచి గణేష్ లను పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో సమస్యలు తెలుసుకోవాలని వస్తే, అనుమతించకపోగా అరెస్టు చేయడం దారుణం అన్నారు. పోలీసు చర్యలను తీవ్రంగా ఖండించారు .ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు ఎర్రవటి సాయిబాబా, బురి గా రి మహేష్, రమేష్ యాదవ్, శివ సూరి, గౌస్, ఆటో మౌలా, చాకలి సాయిలు, తోపాటు తదితర తెలంగాణ వాదులు, బి ఆర్ఎస్ కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## శ్రీ సాయి హనుమాన్ ఆలయంలో అన్నప్రసాద వితరణ మహోత్సవం



**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కల్కి చెరువు కట్టపై నిర్మించిన శ్రీ సాయి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో గురువారం పడి గే ల లావణ్య –శ్రీనివాస్ (శెట్టి) దంపతులు వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు అన్నప్రసాద వితరణ దాతకు పూలమాల, జ్ఞాపికా,శాలువతో ఘనంగా సన్మానించారు. శ్రీ సాయి హనుమాన్ ఆశీస్సులు వారిపై, వారి కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా ఉండాలని మనసారా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి హనుమాన్ ఆలయం అధ్యక్షులు కాపర్తి సంగమేశ్వర్ గుప్తా, ఉపాధ్యక్షులు ఉప్పరి లింగం, ప్రతినిధులు లక్ష్మణ్, శ్రీనివాస్ తోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, శ్రీ సాయి హనుమాన్ భక్తులు, మహిళలు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## విజయ తెలంగాణ డైరీ పార్లర్‌ను ప్రారంభించిన రాష్ట్ర డైరీ కార్పోరేషన్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి



**టైమ్స్ అఫ్ వార్త – మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్**

తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి సౌజన్యంతో, వారి అబిడ్స్ రోడ్, బషీర్ బాగ్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ విజయ డైరీ పార్లరును, విజయ డైరీ సంస్థ శచంద్రశేఖర్ రెడ్డి, తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ ఎండి అన్నపూర్ణ కలసి తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పోరేషన్ చైర్మన్ గుత్తాఅమిత్ రెడ్డి ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విజయ డెయిరీ ద్వారా తొందర్లో తెలంగాణ వ్యాప్తంగా మరిన్ని డెయిరీ పార్లర్లు ప్రారంభించాలనే సంకల్పంతో పనిచేస్తున్నాం అని గుత్తా అమిత్ రెడ్డి అన్నారు.

## గురుకుల విద్యార్థులకు వనభోజనాలు..

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల విద్యార్థులు వనభోజన కార్యక్రమానికి మైలారంలోని కొచ్చెర మైసమ్మ ఆలయ ప్రాంగణానికి వెళ్లారు. కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు వనభోజనం చేశారని తెలిపారు. ఆనందంతో ఆటపాటలు డాన్సులు చేశారన్నారు. ఈ కార్యక్రమం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

## కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా తాడుకోలు మధుసూదన్ రెడ్డి విజయం

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**



రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో బాన్సువాడ గ్రామీణ మండలంలోని తాడుకోలు గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయాన్ని కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ యువనాయకత్వాన్ని తయారు చేస్తానని తెలిపారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
06-12-2024




# ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ఆవిష్కరణ

**ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్**

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం రాష్ట్ర సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్ రెడ్డి, కేశవరావు, షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతికుమారి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తదితరులతో కలిసి లాంఛనంగా ఆవిష్కరించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. 22500 కోట్ల రూపాయలను వెచ్చిస్తూ తొలివిడతగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.



నిరుపేద మహిళలు, వితంతువులు, దివ్యంగులు, వ్యవసాయ కూలీలు, ట్రాన్స్ జెండర్లకు, గిరిజన, దళిత కుటుం బాల వారికి ఇళ్ల మంజూరీలో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అర్హులైన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేసేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సర్వే యాప్ ద్వారా ఎంపిక చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సి పల్ డివిజన్లు, వార్డులలో అధికారులతో కూడిన బృందాలు పర్యటిస్తూ ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తారని తెలిపారు. కనీసం 400 చదరపు అడుగుల స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకునేలా, ఒక్కో ఇంటికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల చొప్పున నిధులను లబ్ధిదారుల ఖాతాలలో నాలుగు విడతలుగా జమ చేస్తుందని అన్నారు. పేద కుటుంబాల వారికి సైతం సామాజిక గౌరవం కల్పిస్తూ వారి సొంతింటి కలను సాకారం చేయాలనే ఉదాత్తమైన ఆశయంతో ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్ధవంతంగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో జరిగే ఆటోల రాష్ట్ర బందును విజయవంతం చేయండి

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**



తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ డ్రైవర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఈనెల 7న జరిగే రాష్ట్రవ్యాప్త ఆటో బంద్ ను విజయవంతం చేయాలని యూనియన్ నాయకుడు శివకుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మోపాల్ మండల కేంద్రంలో బందును విజయవంతం చేయాలని పిలుపులో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి, ఆటో యూనియన్ నాయకుడు ఎం. శివ కుమార్, మరో నాయకుడు బండి మీద నరసయ్య మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ఆటో డ్రైవర్లకు, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లకు ప్రతి ఒక్కరికి 15000 రూపాయలు ఇస్తానని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందనీ, దానిని ఇంతవరకు అమలు చేయలేదని, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని కల్పించడంతో ఫలితంగా ఆటో డ్రైవర్ల గిరాకీ దెబ్బతిన్నదన్నారు. వారి బతుకు ఛిధ్రమైందనీ, పలు రకాల ఆంక్షలు పెట్టి ఆటో డ్రైవర్లను ఆర్టిఏ వారు ఇబ్బంది పెడుతున్నారనీ వాపోయారు . కొందరు యూనియన్ నాయకులమనే పేరుతో పైరవీలు చేస్తూ ఆటో డ్రైవర్లను వేధిస్తున్నారన్నారు. కావున ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 7న జరిగే రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని ఆటో డ్రైవర్లను, ఓనర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మోహన్, సలీం, బాబా, భూమయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సైన్స్ ఫెయిర్, సైన్స్ ఎగ్జిబిషన్

**టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ విద్యావిభాగం**

నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 6, 7 తేదీలలో రెండు రోజులపాటు సైన్స్ ఫెయిర్ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నారు. జిల్లాస్థాయి ఇన్స్పైర్, సైన్స్ ఎగ్జిబిషన్ సంయుక్తంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల స్థానిక ఎస్ ఎఫ్ ఎస్ హై స్కూల్ లో జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరగనుంది. శుక్రవారం ఉదయం 9:30కు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. అదేవిధంగా శనివారం మధ్యాహ్నం 3: 30 గంటలకు ముగింపు కార్యక్రమం జరగనుంది. జిల్లా స్థాయి ఇన్స్పైర్, రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన సంబంధించిన ప్రాజెక్టులకు గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియలను ప్రారంభించామని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సైన్స్ అధికారి గంగా కిషన్ తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరు భాగస్వాములై సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కాంతారావు, సీతయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో ఘనంగా పడిపూజ మహోత్సవం..

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**

బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో గురువారం మధ్యాహ్నం పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పురుషోత్తం శర్మ వేదమంత్రాలు మధ్య అంబిలిపూర్ భీమ్ స్వామి 18 మెట్ల పూజ చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధరించిన స్వాములు అంబిలిపూర్ బాలరాజ్ ,మల్లికార్జున్ గురుస్వామి, రాజేశ్వర్గౌడ్, మార్గం వెంకటేష్ ,నార్ల శ్రావణ్, బెజవాడ సంతోష్ ,మహిళలు, పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ సిర్పూర్ విద్యార్థులకు బహుమతులు

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ విద్యావిభాగం**



చిమ్మపూడి ఫౌండేషన్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపూర్ లో విద్యార్థులకు వివిధ సృజన పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు వి. సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన పాఠశాలల్లో చిమ్మపూడి ఫౌండేషన్ వారు ఈ పోటీలను నిర్వహిస్తున్నారని, దీనిలో భాగంగా సిర్పూర్ పాఠశాలలో పోటీలు నిర్వహించారని వారు తెలిపారు. ఈ పోటీలకు జిల్లా కన్వీనర్ గా ఉన్న డాక్టర్ కాసర్ల నరేష్ రావు మాట్లాడుతూ చిమ్మపూడి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో వివిధ పాఠశాలల్లో కూడా ఈ పోటీలు నిర్వహించనున్నామన్నారు. దీనికి ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక సహకారం అందిస్తుందని తెలిపారు. ఇలాంటి పోటీలు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో తెలుగు భాషా ప్రావీణ్యాన్ని పెంపొందింపజేస్తున్న చిమ్మపూడి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిమ్మపూడి శ్రీ రామమూర్తికి కాసర్ల కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు భాషా క్రీడా పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా "పదజాల ప్రగతి", "ఇటు అటు ఒకటే " అనే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పదవ తరగతి చదువుతున్న పి. నందిని, తబస్సుమ్, 9వ తరగతి చదువుతున్న ఎం. హరిణి, ఆర్. వంశిక, 8వ తరగతి చదువుతున్న సిహెచ్ శ్రీ చరణ్, టి. గాయత్రి, 7వ తరగతి చదువుతున్న ప్రణూష, సుశాంత్, 6వ తరగతి చదువుతున్న సాయి లక్కీ, సింధు విజేతలుగా నిలిచారు. ఈ విద్యార్థులకు ఏర్పాటుచేసిన బహుమతుల ప్రదాన సభ పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ అభినందించారు. పాఠశాలలో ఈ పోటీలు నిర్వహించిన డాక్టర్ కాసర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, గాయత్రి, అక్బర్ బాషా, డాక్టర్ హజారే శ్రీనివాస్, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకురాలికి సన్మానం

**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**



పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులకు వంట వండడంపై అవగాహన కల్పించేందుకు జిల్లా కేంద్రంలోని బాలభవన్ లో జిల్లా స్థాయిలో వంటల పోటీలను నిర్వహించారు. ఈమేరకు నిర్వహించిన పోటీల్లో ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత తెలుగు మీడియం పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకురాలు దేరడిలక్ష్మి జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతిని పొందారు. ఈ సందర్భంగా ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎంఈఓ సాయిలు, ఉపాధ్యాయులు అభినందిస్తూ సన్మానించారు. ఈసందర్భంగా ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు సాయిలు ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులకు ప్రతీరోజు మంచి రుచికరమైన నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించి మంచి పేరును తీసుకురావాలని అన్నారు.

## ఏఆర్టి సెంటర్లో సమాచారం అందించే పోస్టర్ల ఆవిష్కరణ

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లోని ఏఆర్టీ సెంటర్లో రోగులకు సమాచారం అందించే పోస్టర్లను విడుదల చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో ముఖ్యంగా ఏఆర్టీ సెంటర్ కు వచ్చే రోగులకు సంబంధించిన విషయాలు, పలు సూచనలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఈ పోస్టర్లు సూచిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డాక్టర్ దేవి అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ చిట్టిమిల్ల సంతోష్, డాక్టర్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న పోచారం

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**



ఎల్లరెడ్డి లో ప్రముఖ న్యాయవాది సాయిప్రకాష్ దేశ్పాండే కూతురి వివాహ వేడుకలో గురువారం పాల్గొన్న ప్రభుత్వవ్యవసాయసలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్‌రాజ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులూ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి తదితరులు, పాల్గొన్నారు .

## కొత్తబాద్ మాజీ సర్పంచ్ సాయిలును పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**

బాన్సువాడ మండల పరిది లో కొందరినీ పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి కొత్తబాద్ మాజీ సర్పంచ్ దళిత నాయకులుబేగరి సాయిలు తండ్రి మారుతి ఇటీవలే గుండేపోటుతో మరణించారు విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి సాయిలు వారి కుటుంబసభ్యులను పరామర్శించి మారుతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారుఈ కార్యక్రమం లో తీర్మాల పూర్మాజీ సర్పంచ్జిన్నారఘు ,పార్టీనాయకులు సలీమ్,జీవన్ ,తదితరులు, పాల్గొన్నారు.

## అధికారుల సమీక్షలో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ**



హైదరాబాద్ చింతల్‌లోని రీజినల్ కార్యాలయం లో గురువారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు కార్పొరేషన్ చైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ ఎండి రాములు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## మంత్రివర్యులు దామోదర రాజనరసింహాకి జన్మదిన శుభాకాంక్షలు

**జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్**



**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహా కి జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని వారి స్వగృహంలో మంత్రి దామోదర రాజనర్సింహా ని కలిసి పుష్పగుచ్చమిచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

# ప్రజాభిప్రాయానికి అనుగుణంగా సమగ్ర నివేదిక సమర్పిస్తాం

**బీసీ డేడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు వెల్లడి**

**స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల దామాషాపై విజ్ఞాపనలు స్వీకరణ**

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల నుంచి అభ్యర్థనలు స్వీకరించేందుకు వీలుగా ఏర్పాటైన బీసీ డెడికేటెడ్ కమిషన్ గురువారం నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిజామాబాద్ ఉమ్మడి (నిజామాబాద్, కామారెడ్డి) జిల్లాలకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ జరిపింది. కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావు, కార్యదర్శి బి. సైదులు ఆయా కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల నుంచి రాతపూర్వకంగా విజ్ఞాపనలను స్వీకరించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి చేరుకున్న కమిషన్ చైర్మన్ కు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. నాయి బ్రాహ్మణ సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, బీసీ సంక్షేమ సంఘం, ముదిరాజ్, మేదరి, పూసల సంఘం, వడ్డెర సంఘం, చేతివృత్తుల, కుల సంఘాలు, కుమ్మరి, యాదవ, రజక, వీరభద్రీయ, నకాషీ, వాల్మీకి, ముస్లిం మైనారిటీ, దూదేకుల, బాగ్బాన్, మేర, గాండ్ల తేలికుల, మత్స్య సహకార తదితర సంఘాల ప్రతినిధులు తమతమ కులాలవారి ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, రాజకీయ స్థితిగతులను కమిషన్ చైర్మన్ కు వివరిస్తూ విజ్ఞాపనలను సమర్పించారు. హైకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు... ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి బూసాని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.., స్థానిక సంస్థలలో బీ.సీ రిజర్వేషన్లు ఎలా ఉండాలనే దానిపై రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటయ్యిందని తెలిపారు. ప్రత్యేకించి గ్రామపంచాయతీలో, వార్డులో, జిల్లా, మండల పరిషత్ లలో ఎంత శాతం రిజర్వేషన్ ఉండాలో పేర్కొనే విషయమై కమిషన్ ఏర్పాటయ్యిందని చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వివిధ జిల్లాలలో కుల సంఘాలు, వ్యక్తులు, సంస్థలతో అభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతున్నదని, ఇప్పటివరకు 8 ఉమ్మడి జిల్లాలలో ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో కూడా ప్రజాభిప్రాయ సేకరణ జరిపిన అనంతరం అన్ని అంశాలను కూలంకశంగా పొందుపరుస్తూ సమగ్ర నివేదిక సమర్పిస్తామని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా, బీసీల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఉండాలనే అంశంపై ఎక్కువ మంది వారి విజ్ఞాపనలు అందించారని, కులాలను ఏ, బి, సి, డి గా వర్గీకరణ చేస్తే ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయాన్ని వెలుబుచ్చారని అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఇప్పటివరకు ప్రాతినిధ్యం లేని కులాలకు అవకాశాలు కల్పించాలని, తదితర అంశాలకు సంబంధించి విజ్ఞాపనలు సమర్పించినట్లు చైర్మన్ వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు




అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, కామారెడ్డి జెడ్పి సీఈఓ చందర్ రాథోడ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ అధికారి రమేష్ తదితరులు ఉన్నారు.



TIMES OF VARTHA (06-12-2024)MADKA_times of varha main (13-2).qxd 12/6/2024 6:28 AM Page 7





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
06-12-2024



## ప్రతిభ నైపుణ్యతలు ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో విజేతలుగా తిరిగి రావాలి

**కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి రంగా వెంకటేశ్వర్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్/ కామారెడ్డి స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నీలో పాల్గొనే జిల్లా జట్టు ఆ పోటీల్లో తమదైన శైలిలో ప్రతిభ నైపుణ్యతలను ప్రదర్శించి విజేతలుగా తిరిగి రావాలని కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగా వెంకటేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 71వ స్టేట్ సీనియర్ ఉమెన్ కబడ్డీ ఛాంపియన్షిప్ కోసం జిల్లా కేంద్రంలోని స్థానిక లయోలా పాఠశాల ప్రాంగణంలో జిల్లా మహిళా కబడ్డీ జట్టు ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగా వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ నైపుణ్యాలను ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో రాణించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాణాల భాస్కర్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే. పీ. అనిల్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు బాలు, లక్ష్మణ్ రాథోడ్, జాయింట్ సెక్రటరీస్ సబాత్ కృష్ణ, సతీష్ రెడ్డి, రమ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పై ట్రైనుకు ఎదురెళ్ళి యువకుని ఆత్మహత్యా యత్నం...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / నవీపేట్

నవీపేట్ మండల కేంద్రంలోని దర్యాపూర్ రైల్వే గేటు వద్ద ఓ వ్యక్తి బైక్ పై రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన గురువారం ఉదయం చోటు చేసుకొంది. రైల్వే పోలీసులుతెలిపిన వివరాలు ప్రకారం వివరాలిలా ఉన్నాయి.. భీంగల్ గ్రామానికి చెందిన జగదీశ్ అనే వ్యక్తి నవీపేట మండల కేంద్రంలోని గత కొన్ని రోజులుగా నివాస ఉంటున్నాడు. గత కొద్ది రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ కలహాల కారణంగా మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకునేందుకు నిర్ణయించుకొని నవీపేట్ లోని దర్యాపూర్ రైల్వేగేట్ వద్ద రైలు పట్టాలపై ద్విచక్ర వాహనంతో ఎదురుగా వస్తున్న సాయినగర్ తిరుపతి వీక్లీ రైలును ఢీకొట్టే ప్రయత్నం చేశాడు,అటువైపుగా వస్తున్న రైలు కు ఎదురుగా బైక్ పై ఆయువకుడు వేగంగా వస్తున్నట్లు గమనించిన రైల్వే గేట్ హెల్పర్ రైలు పైలెట్ కు సమాచారాన్ని అందించారు. ట్రైన్ పైలెట్ రైలును నిలిపివేసి రైల్వే పోలీసులకు సమాచారాన్ని అందించారు.అక్కడికి చేరుకొన్న పోలీసులు ఆయువకుడుని నిజామాబాద్ రైల్వే స్టేషన్ కు తరలించారు,ఆత్మహత్య యత్నం చేసిన జగదీష్ అనే యువకుడికి ఆర్థిక ఇబ్బందులు,కుటుంబ కలహాలు ఉన్నాయని తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు.సమస్యలను ఎదుర్కోలేక మనస్థాపానికి గురై ఆయువకుడు ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిపారు.ఆయువకుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు.రైల్వే గేట్ హెల్పర్, ట్రైన్ పైలెట్ అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పిందని పోలీసులు తెలిపారు.

## మాదిగ ఉపకులాలు ఏకంగా ఉండాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య...**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

మాదిగలు,మాదిగ ఉపకులాలు సమస్యలను సంఘటితంగా ఎదుర్కోవాలని,మాదిగ ఉపకులాలు ఏకంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గ సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాట్లాడుతూ... ఎస్సీల వర్గీకరణను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.వర్గీకరణ విషయంలో ఎన్ని అడ్డంకులచ్చిన వెనక్కితగ్గేది లేదన్నారు.అనంతరం రెంజల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా లసింగారి నరేష్, ప్రధాన కార్యదర్శి దగుల రూపేష్,ఉపాధ్యక్షులుగా మహేశ్,రవి ప్రసాద్, కార్యదర్శిగా ప్రకాష్, బాబురావు,కోశాధికారిగా రవి, సహాయ కార్యదర్శిగా దగుల అశోక్,సహధారులుగా దగుల నాగేశ్వరరావు,ఉద్యోగ సంఘాల నాయకులుగా సాయిబాబా,పులేందర్,ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో ప్రభాకర్,నవీన్,రవితేజ, శ్రీకాంత్,భూమయ్య,శంకర్ లక్ష్మణ్,లక్ష్మణ్,సతీష్ తదితరులు ఉన్నారు.

## బిసి సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఉమాకాంత్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన న్యాయవాది నస్పూరీ ఉమాకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు మంచిర్యాల పట్టణంలో గురువారం ఉమాకాంత్ కు సంఘం జిల్లా అధ్యక్షుడు డా. ఊదారి చంద్రమోహన్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లాలో బీసీ ల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నాణ్యమైన విద్యతోపాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ఇన్నర్ వీల్ క్లబ్ 315 డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎమ్. ప్రేమలత**

**ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఇన్నర్ వీల్ క్లబ్ ల సేవలు**

**త్రాగునీటి సౌకర్యానికి మరమ్మతులు, పరిసరాల పరిశుభ్రతకు సామాగ్రి అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇన్నర్ వీల్ క్లబ్ 315 డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎమ్. ప్రేమలత అన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ సేవలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లీలో గల బాలికల ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల మరమ్మతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిస్ట్రిక్ట్ చైర్మన్ ప్రేమలత మాట్లాడుతూ.. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ సంయుక్త ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఏడాది పాటు ఈ పాఠశాల పై ప్రత్యేక దృష్టిని సాధించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పేద మధ్య తరగతికి చెందినవారు కావడంతో వారికి అందిస్తున్న ఉచిత విద్యలో భాగంగా సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ తమ వంతు బాధ్యతగా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సహకారం అందిస్తుందన్నారు. ఇందులో భాగంగా త్రాగునీటి సౌకర్యంతో పాటు చేతులు శుభ్రపరచుకునే కుళాయికి సంబంధించిన సుమారు 8 నుంచి 10 ట్యాప్ లను బిగించేందుకు ఒక గోడను నిర్మించారు. అదేవిధంగా అందులో కొత్త ట్యాప్ లను ఏర్పాటు చేయించారు. దీంతోపాటు నిరుపయోగంలో ఉన్న ఆర్వో ప్లాంట్ ను సైతం రిపేర్ చేయించి అందుబాటులోకి తెచ్చారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత కోసం వ్యర్థాలను, చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా డస్ట్ బిన్ లను అందజేశారు. విద్యార్థులు తమ పాఠశాల ప్రాంగణాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవడంలో బాధ్యత వహించాలని సూచించారు. ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్నర్ వీల్ క్లబ్ 315 డిస్ట్రిక్ట్ చైర్మన్ ప్రేమలతను ఘనంగా సన్మానించారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు రూపా మిట్టల్, కవిత అగర్వాల్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు వైష్ణవి రాచకొండ, డాక్టర్ తేజస్వి కళ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కాపర్తి అనిత, మూడ శిరీష, డాక్టర్ స్రవంతి చిద్రవార్, నేహా అగర్వాల్, స్వరూప రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ రాజ్యమంటేనే హింస.. పోలీసు పాలనతో తెలంగాణ ఆగం

**హరీష్ రావుతో సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్ అక్రమం**

**రేవంత్ సర్కారు తీరును ఖండించిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఇందిరమ్మ రాజ్యం అంటేనే అంతులేని హింస అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లో సాగుతున్న పోలీసు పాలనతో తెలంగాణ రాష్ట్రం ఆగమవుతోందని ఆయన గురువారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావుతో సహా పలువురు బీఆర్ఎస్ నేతల అరెస్ట్ అక్రమమని ఆయన తీవ్రంగా ఖండించారు.తన ఫోన్ ట్యాపింగ్ అవుతోందని ప్రజాస్వామ్య పద్ధతిలో పోలీసు స్టేషన్ కు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై తప్పుడు కేసు నమోదు చేయడం ఎక్కడి న్యాయమని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఐని ప్రశ్నించినందుకు పాడి కౌశిక్ రెడ్డిపై కేసులు పెట్టడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్ళిన మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, బీఆర్ఎస్ ఇతర నేతలను అరెస్టు చేయడం కాంగ్రెస్ సర్కారు నిరంకుశత్వానికి నిదర్శనమని ఆయన నిప్పులు చెరిగారు. ఫిర్యాదు తీసుకునే ధైర్యం లేని ప్రభుత్వాన్ని తప్పు బడుతున్న ప్రజలు హింసాత్మక ఇందిరమ్మ రాజ్యంపై తిరగబడే రోజు ఎంతోకాలం లేదని ఆయన హెచ్చరించారు. పాడి కౌశిక్ రెడ్డిపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఆటోల బంద్‌కు అందరూ సహకరించాలి

**యూనియన్ నాయకుడు శివకుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఈనెల 7న జరిగే రాష్ట్రవ్యాప్త ఆటో బంద్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని యూనియన్ నాయకుడు శివకుమార్ కోరారు. ఈ సందర్భంగా నగరంలోని పలుచోట్లలో బందును విజయవంతం చేయాలని పిలుపులో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ఆటో డ్రైవర్లకు, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లకు ప్రతి ఒక్కరికి రూ.15000లు ఇస్తానని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందనీ, దానిని ఇంతవరకు అమలు చేయలేదని, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని కల్పించడంతో ఫలితంగా ఆటో డ్రైవర్ల గిరాకీ దెబ్బతిన్నదన్నారు. వారి బతుకు ఛిద్రమైందనీ, పలు రకాల ఆంక్షలు పెట్టి ఆటో డ్రైవర్లను ఆర్టిఏ వారు ఇబ్బంది పెడుతున్నారనీ వాపోయారు . కొందరు యూనియన్ నాయకులమనే పేరుతో పైరవీలు చేస్తూ ఆటో డ్రైవర్లను వేధిస్తున్నారన్నారు. కావున ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 7న జరిగే రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని ఆటో డ్రైవర్లను, ఓనర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మోహన్, సలీం, బాబా, భూమయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.. వీధి వ్యాపారాలను నియంత్రించాలి..

**రోడ్డు పై ప్రమాదాలు జరుగుతున్నాయి...**

**రోడ్డుపైనే మాంసం విక్రయాలు జరుపుతున్నారు...**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



పాఠశాల ముందు వీధి వ్యాపారాలను నియంత్రించాలని లర్నర్స్ పాఠశాల కరస్పాండెంట్ బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు గురువారం వినతిపత్రం అందజేశారు. బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో ను లర్నర్స్ పాఠశాల కరెస్పాండెంట్ రాధాకృష్ణ, హన్మంత్ రావు లు మర్యాద పూర్వకంగా కలిశారు. వీధి వ్యాపారుల కోసం మున్సిపల్ వారు కేటాయించిన స్థలంలో కాకుండా పట్టణంలోని గోశాల రోడ్డులో గల లెర్నర్స్ పాఠశాల దగ్గర రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, దీంతో రహదారిపై వెళ్లే వారికి, పాఠశాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. మున్సిపల్ వారు కేటాయించిన స్థలంలో కాకుండా రోడ్డుపై మాంసం విక్రయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.రోడ్డు ప్రక్కన ఉన్న ఇండ్ల వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రోడ్డును ఆక్రమించుకుని నెలకొల్పిన వీధి వ్యాపారాల వలన రోడ్డు ఇరుకుగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.గతంలో అధికారులకు చాలాసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.వీధి వ్యాపారులను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.వారితో పాటు సుధాకర్, షేక్ ముస్తఫా తదితరులు ఉన్నారు.

TIMES OF VARTHA (06-12-2024)MADKA_times of varha main (13-2).qxd 12/6/2024 6:28 AM Page 8



## 40 ఏళ్ల తర్వాత మైనారిటీ యువకుడికి యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి

### యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ అర్బన్ అధ్యక్షుడిగా మొయిన్ యూనిస్ భారీ మెజారిటీతో ఎన్నిక




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ అర్బన్ అధ్యక్షుడిగా ప్రతి యువకుడికి యువనేతగా వర్ధమాన యువ నాయకుడు మోయిన్ యూనిస్ ఎన్నికైన నేపథ్యంలో యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు అభినందనలు, అభినందనలు తెలిపే ప్రక్రియ కొనసాగుతోంది. గత 40 ఏళ్ల తర్వాత నిజామాబాద్ నగరంలో మైనార్టీ ముస్లిం యువకుడికి యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్ష పదవి దక్కడం గమనార్హం. ఆయన అసమాన పనితీరు, కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన అద్భుతమైన సేవలను దృష్టిలో ఉంచుకుని డైనమిక్ యువ నాయకుడు మొయిన్ యూనిస్ యూత్ కాంగ్రెస్ నిజామాబాద్ అర్బన్ అధ్యక్షుడిగా భారీ మెజారిటీతో ఎన్నికయ్యారు. మొయిన్ యూనిస్ 2013లో ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించాడు. కేవలం ఒక సంవత్సరం 2014 లో తన అద్భుతమైన పనితీరు కారణంగా కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2015 నుంచి 2018 వరకు నిజామాబాద్ సిటీ యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా పనిచేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించే హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి జిల్లా మహాసభను జయప్రదం చేయండి

### జిల్లా ప్రధాన కార్యదర్శి తోపునూరు చక్రపాణి

### జిల్లా కార్యాలయంలో పోస్టర్ల ఆవిష్కరణ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోపునూరు చక్రపాణి పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రెండవ జిల్లా మహాసభ పత్రిక గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా రెండు సంవత్సరాల జరగబోయే ప్రణాళిక కార్యక్రమాల గురించి చర్చించుట అదే విధంగా గతంలో జరిగిన కార్యక్రమాల గురించి ఈ సమస్యల మీద పోరాటం చేయడానికి కావలసిన ఉద్యమం, అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి మా సమస్యల మీద కార్యక్రమాలు రచించుట గురించి కూడా ఈ సమావేశం సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలీచాలని స్లాబ్ రేటు ఇస్తూ నాణ్యమైన భోజనం పెట్టాలని, మెనూ ప్రకారం పెట్టాలని కార్మికులను వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. అధికారులు ఇది సరి అయింది కాదను, మెనూ ప్రకారం పెట్టాలంటే ఒక పిల్లగాడికి స్లాబరేట్ 20 నుంచి 25 రూపాయలు కావాలనీ, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని పదివేల రూపాయలు ఇవ్వాలని మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ పావని, అదేవిధంగా డి ఈ ఓ అశోక్, ఏ ఐ టి యు సిరాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య హాజరవుతారన్నారు. ఈ సమావేశానికి జిల్లా మహాసభ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ కార్మికులందరూ తరలి రావలసిందిగా కోరుతున్నాం అన్నారు. ఈ సమావేశములో హనుమాన్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింగ్ రావు, సాయిలత, లింగవ్వ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఘన స్వాగతం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ పర్యటనకు హాజరైన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిని గురువారం సాయంత్రం జిల్లా ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకోగా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు డీసీపీ కోటేశ్వరరావు, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్లతో సీఈఓ అతిథి గృహంలో కొద్దిసేపు భేటీ అయి స్థానిక అంశాలపై చర్చించారు.

## పదోన్నతి పత్రాలు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిలో విధులు నిర్వహిస్తున్న పలువురు కార్మికులకు వివిధ డిస్నిగేషన్ నకు సంబంధించిన పత్రాలను అందజేశారు. గురువారం గనిపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గని మేనేజర్ ప్రవీణ్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు హాజరై, కార్మికులకు పదోన్నతి పత్రాలు అందజేశారు. అనంతరం శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ, ఒకప్పుడు పదోన్నతుల కోసం ఎన్నో సంవత్సరాలు ఎదురు చూసేవారని, కానీ ప్రస్తుతం ఖాళీలు ఉన్న వెంటనే పదోన్నతులు ఇవ్వాలని గుర్తింపు సంఘంగా కోరడమైనదని తెలిపారు. దానికి అనుగుణంగానే నేడు కార్మికులకు పదోన్నతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్మికులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంతకుముందు జనరల్ మజ్దూర్ లుగా ఉంటే, అన్ని పనులు చేయాల్సి వచ్చేదని, ఇకముందు ఏ పదోన్నతి వచ్చిందో, ఆ పనులనే చేయాల్సి ఉంటుందని తెలిపారు. రానున్న రోజుల్లో యాక్టింగ్ చేసిన వాళ్లందరికీ పదోన్నతి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా కేకే 5 గనిలో ఎస్డిఎల్ యంత్రాలపై యాక్టింగ్ చేస్తున్న ఉద్యోగులకు ఖాళీలతో సంబంధం లేకుండా పదోన్నతులు ఇవ్వాలని ఏరియా జిఎం తో మాట్లాడి, కార్పొరేట్ కు లెటర్ పెట్టిస్తామని తెలిపారు. అదే విధంగా కార్పొరేట్ స్థాయిలో సమస్యలు పరిష్కరిస్తామని, అలవెన్సులపై ఐటి ని యాజమాన్యమే భావించేలా, కార్మికులకు సొంతింటి పథకం కోసం కృషి చేస్తామన్నారు. ఏఐటియుసి ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఉంటుందని, కొన్ని సంఘాలు స్ట్రక్చర్ కమిటీ పై అవగాహన లేక ఏఐటియుసి పే బురదజల్లే విధంగా మాట్లాడుతున్నారని, ఇటువంటి విమర్శలు మానుకొని, కార్మికుల పక్షాన నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు విక్రమ్ సింగ్, కుమారస్వామి, గని యూనియన్ ఉపాధ్యక్షుడు గోవిందుల రమేష్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ప్రేమ్ లాల్, మైనింగ్ స్టాఫ్ పిట్ కార్యదర్శి బానోతు నాగేశ్వరరావు నాయక్, సేఫ్టీ కమిటీ సభ్యులు మేకల సంతోష్, పంగ చంద్రశేఖర్, ఊదారి శ్రీకాంత్, భుక్య రాజేందర్ లు పాల్గొన్నారు.



## విజయోత్సవాల సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఇచ్చి, ఏడాది గడుస్తున్నా, ఇప్పటివరకు ఎటువంటి హామీలు నెరవేర్చలేదని, దానిపై ఏడాది సందర్భంగా సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటని బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, రాష్ట్ర నాయకుడు ఆరుముళ్ల పోశం, చెన్నూరు నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేష్ లు ఘాటుగా ఆరోపించారు. బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి సూచన మేరకు గురువారం బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ పట్టణంలోని పాత బస్టాండ్ నుండి ప్రారంభమై, మార్కెట్ ప్రాంతంగా గుండా, పాలచెట్టు, దొరల బంగ్లా నుండి రామకృష్ణాపూర్ పట్టణానికి చేరుకొని, అక్కడి బిజెపి నాయకులను కలిసి ఆర్కేపీ రామాలయం మీదుగా రాజీవ్ చౌక్ నుండి సూపర్ బజార్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు అబద్ధాలు 66 మోసాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జైపూర్ ఇంచార్జి మల్యాల రాజమల్లు, సభ్యత్వ నమోదు కన్వీనర్ కోలేటి శివ, మందమర్రి ఇంచార్జ్ దేవరకొండ సంజీవరావు, రాష్ట్ర నాయకులు రాంటెంకి దుర్గారాజ్, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, సభ్యత నమోదు కో కన్వీనర్ కట్ల తిరుపతి, పట్టణ ఉపాధ్యక్షులు పోతునూరి రాజేందర్, యువజన నాయకులు రంగు శ్రీనివాస్, కామెర రవి, బూత్ అధ్యక్షులు పారిపెల్లి శ్రీనివాస్, వంగల గణపతి, పిల్లి శంకర్, సదానందం, మందమర్రి, క్యాతనపల్లి బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15 శాతం ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లను ఎస్సీ జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలి


### మాదిగ జాగృతి సంఘం రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు, జిల్లా కన్వీనర్ తెడ్డు నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




15 శాతం ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లను ఎస్సీ జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలని మాదిగ జాగృతి సంఘం, నిజామాబాద్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా రాష్ట్రాలలో ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కూడా 15% ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని మాదిగ జాగృతి సంఘం ద్వారా కమీషన్ కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో గల ఎస్సీ జనాభాలో 70% ఉన్న మాదిగ జనాభాకు 10 శాతం రిజర్వేషన్లు కేటాయించాలనీ, 30% లోపు ఉన్న మాలలకు 4% రిజర్వేషన్లు కేటాయించాలని, 1% లోపు ఉన్న ఎస్సీ ఉపకులాలకు ఒక శాతం రిజర్వేషన్లను కేటాయించాలని సూచించారు. దీనివలన ఇప్పటివరకూ ఈ రిజర్వేషన్ల ఫలాలను తగు రీతిలో అనుభవించని కులాలకు, జనాభా ప్రాతిపదికన సూచించిన విధంగా వర్గీకరించి రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా భారత రాజ్యాంగ మూల సూత్రమైన సామాజిక న్యాయాన్ని అమలు చేసినట్లు అవుతుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ప్రతినిధులు సంతోష్, బాగేంద్ర, రమేష్, సాయినాథ్, రాజు, వినోద్, సురేష్, గంగాధర్, రవి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## జన్నేపల్లిలో చోరీ.. 90వేల నగదు,ల్యాప్ ట్యాప్ అపహరణ..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తాళం వేసివున్న ఉన్న ఇంటి తాళాలు ధ్వంసం చేసి నగదును దోచుకెళ్లిన సంఘటన నవీపేట్ మండలంలో చోటుచేసుకుంది.నవీపేట్ మండలంలోని జన్నేపల్లి గ్రామానికి చెందిన రమణారెడ్డి అనే వ్యక్తి ఇంటి తాళాలు పగలగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. మొక్కులుతీర్చుకొనేందుకు తమ ఇంటికి తాళం వేసి తిరుపతి వెళ్లారు.తాళం వేసి ఉండడాన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం అర్ధరాత్రి మెయిన్ డోర్ పగులగొట్టి ఇంట్లో ఉన్న బీరువాలను ద్వ%శీ%సం చేసి ఇంట్లో ఉన్న 90వేల నగదును, ఒకల్యాప్ ట్యాప్ ను దొంగలు ఎత్తుకెళ్లినట్టు బాధితులు వెల్లడించిచారు. విషయం తెలుసుకున్న నవీపేట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మానవత్వం చాటిన బండి సదానంద యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

గతంలో తన వద్ద పనిచేసి, మరణించిన పోట్ల షేర్ల రాజయ్య కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందించి, అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ నేత బండి సదానందం యాదవ్ మానవత్వాన్ని చాటాడు. గురువారం సదానందం దంపతులు వారి నివాసంలో రాజయ్య భార్య లక్ష్మి, కుమార్తె శిరీష లకు 5 వేల రూపాయల నగదు, బియ్యం, వివాహానికి కావాల్సిన బట్టలను అందజేశారు. ఈ సందర్భంగా సదానందం యాదవ్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల క్రితం పోట్ల షేర్ల రాజయ్య తన వద్ద పనిచేసి మరణించాడని, డిసెంబర్ 11న అతని కుమార్తె వివాహం ఉండటంతో మానవత్వం సహాయం అందించడం జరిగిందని తెలిపారు.

## రాజీవ్ గృహకల్పలో బోరు మరమ్మతులు చేయించండి

### ఐద్వా ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారికి వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని నాగారం రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్స్ లో బోరు మరమ్మతులు చేయించాలని కోరుతూ ఐద్వా జిల్లా కార్యదర్శి బెజగం సుజాత ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూబోర్ రిపేర్ కావడం వల్ల మంచినీటి సమస్య తీవ్రత పెరిగిందనీ గతంలో ఎన్ని సార్లు రిపేర్ వచ్చిన స్థానికులుగా ఉన్న వాళ్ళం జేబు నుంచి డబ్బులు ఖర్చు పెట్టి చేయించుకోవడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు ఆ మోటర్ పనికిరాదని కొత్త మోటర్ కావాలని మెకానిక్ చెప్పడంతో మున్సిపల్ అధికారి ఈఈ కి ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, జిల్లా అధ్యక్షురాలు అనిత వినతి పత్రం అందజేశామన్నారు. కొంతమంది చిన్నాచితకా లీడర్లు ప్రజలు, అధికారుల దగ్గరికి వస్తే వారి సమస్య పరిష్కారమైతే మంచినీటి పేరుమీద డబ్బులు వసూలు చేయడానికి వీలు కాదని వారు కార్యక్రమాలకు రాకుండా అడ్డుపడుతున్నారన్నారు. ఈ లీడర్ల కారణంగా అక్కడ ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఇవి ఇలాగే కొనసాగితే అడ్డుకుంటున్న వారిపై కూడా చర్యలు తీసుకునేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అనిత పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

TIMES OF VARTHA (06-12-2024)MADKA_times of varha main (13-2).qxd 12/6/2024 6:28 AM Page 9



## రైతుల ఖాతాలలో రూ.10 కోట్ల 80 లక్షలు జమ

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, 10 కోట్ల 80 లక్షల రూపాయల నగదును సంబంధిత రైతుల ఖాతాలలో నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 315కొనుగోలు కేంద్రాల ద్వారా 11 వేల 635 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, సంబంధిత 673 మంది రైతుల ఖాతాలలో 10 కోట్ల 80 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 13 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు.

## యువజన కాంగ్రెస్ నూతన రాష్ట్ర అధ్యక్షుడితో సమావేశమైన మహంత్ అర్జున్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన జక్కిడి శివ చరణ్ రెడ్డి తో గురువారం యువజన కాంగ్రెస్ నాయకుడు మహంత్ అర్జున్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన చరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అర్జున్ మాట్లాడుతూ, చరణ్ రెడ్డి నాయకత్వంలో పని చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ యువజన శ్రేణులందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దేశ యువతగా దేశ భవిష్యత్తును రూపొందించడంలో యువకులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. చరణ్ రెడ్డి నాయకత్వంతో యువ తరం సానుకూల ప్రభావాన్ని చూపగలమని, అర్థవంతమైన మార్పును తీసుకురాగలమని విశ్వసిస్తున్నమని తెలిపారు. యువత శక్తిని గుర్తుంచుకోవాలని నూతన అధ్యక్షుడైన చరణ్ రెడ్డిని కోరారు. భావితరాలకు ట్రస్టీలు, భవిష్యత్ తరాలకు మెరుగైన ప్రపంచం వదిలిపెట్టేలా చూసుకునే బాధ్యత యువతపై ఉందన్నారు.

## విజయవంతంగా నేషనల్ అచీవ్మెంట్ సర్వే - 2024



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

3, 6, 9 తరగతుల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల అంచనాకై పరఖ్ సంస్థ ఆధ్వర్యములో జిల్లాలో నిర్వహించిన ఎంపిక చేయబడిన అన్నిపాఠశాలల్లో విజయవన్తంగా నిర్వహించబడినది. ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి గణితంలో జరిగిన పరీక్షలను మండల విద్యాశాఖ అధికారి వీరపనేని శ్రీనివాసరావు, నాగులంచ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, సి ఆర్ పి పద్మజ పరిశీలించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మదరనియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పరసగాని వేణు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మదరనియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మండల పరిధిలోని చిన్న మండవ గ్రామానికి చెందిన పరస గాని వేణు ఎంపికయ్యారు .వేణు గతంలో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ గా పనిచేస్తున్నారు. అతని ఎంపిక పట్ల మండలంలో కాంగ్రెస్ నాయకుల హర్షం వ్యక్తం చేసినారు.

## లచ్చగూడెంలో ఫిజియో తెరఫీ క్యాంపు.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



లచ్చ గూడెం గ్రామంలో ఫిజియో తెరఫీ క్యాంపు నిర్వహించడంజరిగింది. దానికి ఫిజియో థెరపీ డాక్టర్ జి వసంత, ఐఆర్పిలు కృష్ణారావు, దస్లీ, కేర్ గివర్, లలిత కుమారి, దివ్యాంగ చిన్నారులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

# కేసీఆర్ పెద్దరికాన్ని నిలబెట్టుకోండి

(మొదటి పేజీ తరువాయి)..

ఐటీడీఏల పరిధిలోని నియోజకవర్గాలు, ప్రాంతాల్లోని గిరిజనుల కోసం ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో ప్రత్యేక కోటా ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నల్లమల్లలోని చెంచులు, ఆదిలాబాద్‌లోని గోండులు, భద్రాచలంలోని కోయలు%౯% ఎవరైతే తెలంగాణ మట్టి మనుషులో, తెలంగాణ మూల పురుషులో వారికి ఇందిరమ్మ ఇండ్లను ప్రత్యేకంగా కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. ఇంద్రవెల్లికి వెళ్లి తాను స్వయంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాలు అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఈ నమూనానే పాటించాలని తాము సూచించడం లేదన్నారు. అదే సమయంలో తమకున్న స్థలంలో ప్రతి అంగుళాన్ని లబ్ధిదారులు వినియోగించుకునేలా ప్రతి మండల కేంద్రంలో మోడల్ హాస్‌లు నిర్మిస్తామన్నారు. లబ్ధిదారులు తమ అవగాహన కోసం వాటిని చూడాలని సూచించారు. లబ్ధిదారులు తమ స్థోమతకు తగ్గట్లు అదనపు గదులు నిర్మించుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని సీఎం చెప్పారు.పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 65 వేల ఇండ్లు మాత్రమే నిర్మించింది పదేండ్లు (2004 నుంచి 2014 వరకు) అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 25.04 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిందని తెలిపారు. కొడుకు, కోడలు, అల్లుడు, బిడ్డ వస్తే ఎక్కడ ఉంటారని ఇందిరమ్మ ఇండ్లను ఎన్నికల ప్రచార సభల్లో విమర్శలు గుప్పించిన కేసీఆర్ తన పదేండ్ల పాలనా కాలంలో కేవలం లక్ష డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ప్రారంభించి 65 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 35 వేల ఇండ్ల పూర్తికి తాము రూ.195 కోట్లు కేటాయించామని తెలిపారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయలేదన్నారు. కానీ ఆరు నెలల్లో ఆయన కోసం కోట లాంటి ప్రగతి భవన్‌ను, వాస్తు కోసం సచివాలయాన్ని నిర్మించుకున్నారన్నారు. గజ్వేల్, జన్వాడల్లో ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ భవనాల కోసం ఎకరాల కొద్ది భూమి కేటాయించుకున్నారని తెలిపారు. కేసీఆర్ తన పదవీ కాలంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయలేదన్నారు. ఆయన చెప్పినట్టు కోడి, మేక ఎక్కడ ఉండాలో చూపలేదన్నారు. కానీ కాలనీకో బెల్టు షాపు పెట్టారని విమర్శించారు. లక్ష్యం ఎంత గొప్పదైనా అమల్లో లోపాలు ఉంటే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతింటుందని చెప్పారు. పేదలకు అన్యాయం జరుగుతుందనే ఆలోచనతోనే ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలనకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను సైతం వినియోగిస్తున్నామని తెలిపారు. పునాది స్థాయి నుంచి స్లాబు స్థాయి వరకు ప్రతి దశలోనూ సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం రద్దు చేసిన గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించడమే కాకుండా శాఖకు పూర్తి స్థాయి సిబ్బందిని ఇస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గతంలో తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు.

### కేసీఆర్ అనుభవాన్ని రాష్ట్రానికి పంచాలి

కాంగ్రెస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్ర ఖజానాను కేసీఆర్‌కు అప్పగిస్తే పదేండ్ల పాలనా కాలం తర్వాత ఆయన రూ.7 లక్షల కోట్ల అప్పుతో తమకు అప్పగించారని అన్నారు. కేసీఆర్ పాలనా కాలంలో చేసిన అప్పులు, తప్పులు సరి చేసేందుకు తమకు సమయం పడుతోందన్నారు. సీఎంగా, కేంద్రమంత్రిగా పని చేసిన కేసీఆర్ తన అనుభవాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ఆయన సీఎంగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి నివేదికల రూపంలో అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేవారని గుర్తు చేశారు. నాడు ఆ మంచి సంప్రదాయం ఉందన్నారు. దానిని కొనసాగించాలని సీఎం సూచించారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న హరీశ్‌రావు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చారనీ, కాంగ్రెస్‌లో చేరేందుకే హరీశ్‌రావు కలిశారనే విమర్శలు నాడు వచ్చాయని గుర్తు చేశారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం రాజశేఖర్ రెడ్డిని కలిశానని ఆయన వివరణ ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు అలానే కలిసి సమస్యలు విన్నవించాలని సూచించారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మంత్రులను కలిసి కొడంగల్ నియోజకవర్గానికి రూ.వందల కోట్లు తీసుకెళ్లానని సీఎం తెలిపారు. పాలక, ప్రతిపక్షాలు కలవకుండా చేసింది కేసీఆరేననీ, శత్రు దేశ సైనికుల్లా రెండు పక్షాలను కేసీఆర్ మార్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేసీఆర్‌లో మానసిక పరివర్తన రావాలని అన్నారు. తమిళనాడులో రాజకీయ వైరుధ్యాలు ఎంతగా ఉన్నా ఆ రాష్ట్ర అంశాల విషయంలో పార్టీలకు అతీతంగా వారంతా ఏకమవుతారని తెలిపారు. ఇక్కడ అలానే కావాలని అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి సాధించాల్సిన అంశాలపై రాష్ట్రంలో 17 మంది లోక్‌సభ, ఏడుగురు రాజ్యసభ సభ్యులకు సూచనలు ఇచ్చేందుకు కలిసి రావాలని కేసీఆర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

### నెలకు వడ్డీ రూ. 6,500 కోట్లు చెల్లిస్తున్నాం

కేసీఆర్ పదేండ్ల పాలన కాలంలో చేసిన అప్పులకు రూ.6,500 కోట్లు నెలకు వడ్డీ కడుతున్నామని సీఎం చెప్పారు. రాష్ట్రంలో ఉద్యోగుల జీతభత్యాలకు ఎంత ఖర్చవుతుందో కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ అంత అవుతోందని తెలిపారు. తాము పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత ఆరు నెలలు లోక్‌సభ ఎన్నికల కోడ్‌తోనే సరిపోయిందనీ, కేవలం అయిదు నెలల కాలమే తాము పాలనపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టగలిగామని చెప్పారు. ఈ అయిదు నెలల కాలంలోనే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామనీ, పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చామని సీఎం తెలిపారు. తాము అభివృద్ధి, సంక్షేమం రెండింటి సమతూకం చేసుకుంటూ ముందుకు పోతుంటే చిన్న పిల్లల్లా కేటీఆర్, హరీశ్‌రావు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హోంవర్క్ చేయని పిల్లలు హోం వర్క్ చేసిన పిల్లాడి నోట్సు చింపివేసినట్టు, పక్కన వాడి చేతిలో ఆట బొమ్మలు విరగొట్టే చిన్న పిల్లల్లా హరీశ్‌రావు, కేటీఆర్ ప్రవర్తిస్తున్నారని సీఎం అన్నారు. మనం చేయలేని పని వాళ్లు చేస్తున్నందున చూస్తూ ఉండాలని వారిద్దరికి హితవు చెప్పాలని కేసీఆర్‌కు సూచించారు. తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకునేందుకు మారీచ సుబాహుల్లా, రాహు కేతువుల్లా వారు అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మిషన్ భగీరథ నీరు.. ఆరోగ్యకరమైన నీరు..

### ఏ ఈ ఎర్ర శ్రీనివాసరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



సురక్షితమైన మిషన్ భగీరథ నీటిని తాగటం వల్ల అనారోగ్యం బారిన పడకుండా ఉండాలని ప్రజలకు మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు మండలంలోని ప్రజా పాలన విజయోత్సవాల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన పాల్గొన్నారు,వివిధ గ్రామాల్లో అన్నినీటి సోర్స్ లు, శుద్ధ జల బాండగారాలు,చేతిపంపుల దగ్గర చెత్త చెదారం లేకుండా శుభ్రం చేయించారు, మిషన్ భగీరద నీటి వినియోగంపై గ్రామాల్లో ప్రజలను చైతన్య వంతులను చేస్తూ సురక్షితమైన మిషన్ భగీరద నీరు త్రాగాలని అవగాహన కల్పించి నీటి వినియోగం వల్ల కలిగే ఉపయోగాలు,సందేహాలను ప్రజలకు తెలియచేసారు.

## చింతకాని పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా గుడిమళ్ళ రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకానిలో బైబిల్ మిషన్ చర్చ్ నందు చింతకాని మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది . నూతన కమిటీలో ఎన్నికైన ప్రెసిడెంట్ గుడిమల్ల రాజు, వైస్ ప్రెసిడెంట్ ఆర్ కుమార్, జనరల్ సెక్రెటరీ జి ఆగమన్ ప్రకాష్ , జాయింట్ సెక్రెటరీ కె సౌరి , ట్రెజరర్ టి.రాజేష్ ఎన్నుకోబడ్డారు. గౌరవ అధ్యక్షులుగా కే డేవిడ్ రాజు నియమించడం జరిగింది. తను ప్రేమించి తనను ఎన్నుకున్న ప్రతి ఒక్క దైవజనులకు ఈ సంవత్సరం అంతా రుణపడి ఉంటానని ప్రెసిడెంట్ రాజు అన్నారు.

## అనంతసాగర్‌లో మహిళలకు చీరల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



అనంతసాగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ మరియు గ్రామ మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది . ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు అంబటి వేంకటేశ్వర్లు , కిలారీ మనోహర్ , మాజీ ఎంపీపీ పూర్ణయ్య ,కూరపాటి శిరీష, మహిళా మండల అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి , కన్నబోయిన గోపి , కుప్పల గోవిందరావు, అనంతసాగర్ కాంగ్రెస్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు , మాజీ సర్పంచ్ శ్రీమతి మంగతాయమ్మ , గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## నాగులవంచలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

టైమ్స్ అఫ్ వార్త చింతకాని



మండల కేంద్రం లోని నాగులవంచ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి బుద్దే చిరంజీవి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టడం జరిగింది. మండలంలోని గ్రామ పంచాయతీ లలో మేజర్ గ్రామ పంచాయతీ ఆయిన నాగులవంచ లో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు సైడ్ కాలువలుతీయడం,మరణించిన శునకాల తొలగింపు,కలుపు మందు పిచికారిచేయుట,పిచ్చి మొక్కలతొలగింపు,ఇంటింటికీ ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ,ఇంటి పన్నులు వసూళ్లు వంటి తదితర పనులు ఉదయం, సాయంత్రం చేపడుతుండడం గమనార్హం.వీరి సేవలకు గ్రామ ప్రజలు హర్శించడం గమనార్హం. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయినకొండలు, కంభంపద్మ, మందరాజ్కుమార్, తురక వెంకటేశ్వర్లు, కందిమల్ల.బుచ్చిబాబు,బాషా సాహెబ్, పడిశాలగోపయ్య, భహాటంఫణిరాజు, పడిశాలయశోద, ఓర్సుపుష్ప పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యములను పరిశీలించిన జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి కేశవపట్నం

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి కేశవపట్నం రవి కుమార్ డిసి ఇ బి కార్యదర్శి నారాయణ తో కలసి మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల, చింతగుర్తి, రఘునాథపాలెం మండలమును సందర్శించినారు. 1 నుండి 5 తరగతుల విద్యార్థుల సామర్థ్యములను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసినారు. విద్యార్థుల హాజరు బాగా ఉండటమేగాక విద్యార్థులు నేర్చుకోవటంలో చురుకుగావున్నారని అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించినారు. అన్ని వర్క్ బుక్స్ నందు చేయబడిన విద్యార్థులపనినిఉపాధ్యాయులు క్రమం తప్పకుండా ఉపాధ్యాయులు సరిదిద్దితున్నందుకు సంతృప్తిని వ్యక్తం చేసారు. చాల పరిమిత సంఖ్యలో విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ అవసరమైన వారు వున్నారని వారిని గుర్తించి వారికొరకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొనేందుకు వెంటనే సిబ్బంది సమావేశము నిర్వహించుకొనవలెనని ప్రధానోపాధ్యాయులు హరిశంకర్ కి సూచించినారు. కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066